RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 294, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 28 - జనవరి - 2026 , వెల రూ.5/-

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల
# షెడ్యూల్ విడుదల
### తక్షణమే రాష్ట్రంలో అమల్లోకి ఎన్నికల కోడ్

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఇదే.. ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్
- 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ
- ఫిబ్రవరి 16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల కోసం నేటి నుంచి ఈ నెల 30 వరకు మిగతా.. 2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు
# ఫిర్యాదు చేసిన కేటీఆర్

- సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- కుంభకోణాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో కాంగ్రెస్‌లో వణుకు ప్రారంభమైందన్న కేటీఆర్
- సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్: సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ నేతృత్వంలో మిగతా.. 2లో



2లో

## పవన్ కల్యాణ్ పిఠాపురం
# పర్యటన వాయిదా

నేటి నుంచి కొనసాగాల్సిన పవన్ పిఠాపురం పర్యటన

టౌన్, వార్డు, బూత్ స్థాయి పార్టీ ఎన్నికల నేపథ్యంలో పర్యటన వాయిదా

## ముగిసిన హల్వా వేడుక... బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు
# వాళ్లు బయటికి రారు!

ఢిల్లీ: కేంద్ర బడ్జెట్ 2026-27 రూపకల్పన ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. ఏటా బడ్జెట్ తయారీలో చివరి ఘట్టానికి సూచనగా నిర్వహించే సంప్రదాయ 'హల్వా వేడుక' మంగళవారం నాడు ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఉన్న బడ్జెట్ ప్రెస్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందని, ఇక ప్రింటింగ్ మిగతా.. 2లో



2లో

## ఢిల్లీలో చారిత్రక ఘట్టం.. భారత్-ఈయూ
# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఖరారు

- భారత్, యూరప్ సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు
- 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించిన ఈయూ కమిషన్ అధ్యక్షురాలు

18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత తుది రూపం వచ్చే ఏడాది నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం



ఢిల్లీ: భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు మిగతా.. 2లో

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం...
# పడగొట్టినవి నిలబెడదాం

- రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్రాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులే లక్ష్యంగా కార్యాచరణ
- ప్రాధాన్యత క్రమంలో 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశం
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రణాళికలు



అమరావతి: రాష్ట్రంలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన నిర్మాణాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని మిగతా.. 2లో

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ.. స్పందించిన మల్లు భట్టివిక్రమార్క



2లో

- విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భట్టివిక్రమార్కతో మంత్రులు సమావేశం
- ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని భట్టివిక్రమార్క



## మేడారం జాతరకు
# సర్వం సిద్ధం...

- నాలుగు రోజుల పాటు జరగనున్న మేడారం సమ్మక్క-సారక్క మహాజాతర ప్రారంభం
- ఈ వేడుకకు రెండు కోట్ల మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 251 కోట్లతో భారీ ఏర్పాట్లు
- భక్తుల కోసం ప్రత్యేక బస్సులు, రైళ్లు... అందుబాటులో హెలికాప్టర్ సేవలు!

ఢిల్లీ: తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నేడు (జనవరి 28) ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే ఈ నాలుగు రోజుల వేడుకకు దేశం నలుమూలల నుంచి సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని మిగతా.. 2లో

## సంతోష్ రావుపై కవిత సంచలన ఆరోపణలు




- ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేశాడని ఫైర్
- ప్రగతిభవన్ ముందు గద్దర్ ఎదురుచూపులకు కారణం అతడేనని విమర్శ
- రేవంత్ రెడ్డికి గూఢచారి అంటూ తీవ్ర ఆరోపణలు


2లో

## మారుతున్న కాలానికి అనుగుణంగా
# పార్టీలో మార్పులు రావాలి
### పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన

- టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
- గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్‌బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
- పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి



అమరావతి: మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా.. 2లో



2లో

## ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారు

బీఆర్ఎస్ నేతలపై పొంగులేటి ఫైర్

అధికారం కోల్పోయిన తర్వాత అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని మండిపాటు

హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయిన తర్వాత అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తూ, ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## భారత్ ఒక వరల్డ్ పవర్... రిపబ్లిక్ డే సందేశం పంపించిన పుతిన్

ఢిల్లీ: భారత్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు విశేష గౌరవం ఉందని, ప్రపంచంలోని అగ్రగామి శక్తులలో భారత్ సముచిత స్థానాన్ని ఆక్రమించిందని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆయన పంపిన సందేశంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసించారు. "సామాజిక, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోంది. ప్రపంచ అగ్రశ్రేణి శక్తులలో భారత్ తన స్థానాన్ని సగర్వంగా నిలబెట్టుకుంది. అంతర్జాతీయ శక్తుల నడుమ అత్యున్నత గౌరవాన్ని సంపాదించుకుంది" అని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 5న తాను భారత పర్యటనకు వచ్చినప్పుడు ప్రధాని మోదీతో జరిపిన ఫలవంతమైన చర్చలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశాయని పుతిన్ అభిప్రాయపడ్డారు. "ఉమ్మడి కృషితో అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని, అలాగే ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై మన భాగస్వామ్యాన్ని విజయవంతంగా కొనసాగిస్తామని నేను విశ్వసిస్తున్నాను. ఇది రష్యా, భారత ప్రజల ప్రయోజనాలకు పూర్తిగా అనుగుణంగా ఉంటుంది. అలాగే, న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణానికి దోహదం చేస్తుంది" అని పుతిన్ ధీమా వ్యక్తం చేశారు. మీకు సంపూర్ణ ఆరోగ్యం, ప్రతి విజయం చేకూరాలని, భారత పౌరులందరికీ సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన ముగించారు. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ సమావేశమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఇరు నేతలు ఆర్థికం, రక్షణ, వాణిజ్యంతో సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారత్-రష్యా సంబంధాలు కాలపరీక్షకు నిలిచాయని, తమ స్నేహానికి, భారత్ పట్ల పుతిన్ అచంచలమైన నిబద్ధతకు ధన్యవాదాలు తెలిపారు. 25 ఏళ్ల క్రితం వ్యూహాత్మక భాగస్వామ్యానికి పుతిన్ పునాది వేశారని, 15 ఏళ్ల క్రితం 2010లో దానికి 'ప్రత్యేక విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం' హోదా లభించిందని మోదీ గుర్తుచేశారు. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా పుతిన్ తన నాయకత్వ పటిమతో ఈ బంధాన్ని పెంచి పోషించారని ప్రశంసించారు.

## పవన్ కల్యాణ్ పిఠాపురం పర్యటన వాయిదా

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గ పర్యటన నేడు ప్రారంభం కావాల్సి ఉండగా, అకస్మాత్తుగా వాయిదా పడింది. పిఠాపురంలో పార్టీకి సంబంధించి టౌన్, వార్డు, బూత్ స్థాయి కమిటీ ఎన్నికలు ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు జరగనుండటంతో, ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు జనసేన వర్గాలు తెలిపాయి. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వం కలిగిన ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొని కమిటీలను ఎన్నుకోనున్నారు. ఈసారి తొలిసారిగా సభ్యులే ప్రత్యక్షంగా తమ ప్రతినిధులను ఓటింగ్ ద్వారా ఎన్నుకునే విధానాన్ని జనసేన అమలు చేస్తోంది. రేపు (జనవరి 28) నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పవన్ కల్యాణ్ పిఠాపురం పర్యటనకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

## తెలంగాణ వచ్చిన తొలి పదేళ్లలో ప్రజల సమస్యలు తీరలేదు

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి 10 ఏళ్లలో ప్రజల సమస్యలు తీరలేదని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లొండలోని బొట్టుగూడలో 'కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్' ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాఠశాల ప్రారంభోత్సవ వేదికపై కోమటిరెడ్డి మాట్లాడుతూ... "సరైన విద్య అందితేనే పేదల సమస్యలు తొలగుతాయి. ప్రభుత్వం ఏటా వేల కోట్లు విద్యపై ఖర్చు చేస్తోంది. కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదు" అని అన్నారు. బొట్టుగూడ స్కూల్‌ను ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని, దేశంలో ఎక్కడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాల లేదని, మరెక్కడా కనిపించదని ఆయన గర్వంగా చెప్పారు. స్కూల్‌లో కంప్యూటర్లు, డిజిటల్ బోర్డులు, క్రీడా సదుపాయాలు కల్పించామని వివరించారు. అయితే, విద్యార్థులకు మార్కులు బాగా వస్తున్నా... ఉద్యోగాల సమయంలో అవసరమైన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "మన విద్యార్థులు మార్కుల్లో ముందుంటారు. కానీ స్కిల్స్ లేకపోతే ఉద్యోగాలు రావు. ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో సంభాషించారు, టీచర్లతో చర్చించారు. బొట్టుగూడ స్కూల్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమ మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలని అన్నారు.

## ముఖ్యమంత్రి విదేశాల్లో ఉన్న సమయంలో కీలక భేటీ.. స్పందించిన మల్లు భట్టివిక్రమార్క

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉండగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నిన్న రాత్రి సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ భేటీపై మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. ఉప ముఖ్యమంత్రితో మంత్రులు సమావేశం కాకూడదా అని ఆయన ప్రశ్నించారు. మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమేనని ఆయన స్పష్టం చేశారు. ఇది పాలనాపరమైన అంశాలపై జరిగిన సమావేశమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేనందున మంత్రులు ఉప ముఖ్యమంత్రిగా తనతో చర్చించేందుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ కలిసి ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం చర్చకు దారి తీసిందని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా, మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ, కొందరు పిచ్చివాళ్లు ఏవేవో మాట్లాడుతుంటారని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

## ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్ పట్ల విషం చిమ్ముతున్నారు

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రూపొందిన మంచి పథకాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. రాబోయే ఏప్రిల్ నెలలో మళ్లీ కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని, ఆ తర్వాత మరో మూడు దఫాలుగా ఇళ్లు మంజూరీ చేస్తామని ప్రకటించారు. ప్రజలు గతంలో ఏం జరిగిందో గుర్తుంచుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోందని స్పష్టం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరిక మేరకు నియోజకవర్గానికి రూ.1.30 కోట్ల నిధులు మంజూరు చేశానని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేటలో మూడుసార్లు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎవరినీ ఎదగనీయకుండా ధృతరాష్ట్రుని పాలన చేశాడని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలు తరిమికొట్టిన తర్వాత ఇప్పుడు వర్ధన్నపేట మునిసిపాలిటీపై అవాకులు, చవాకులు పేలుతున్నారని దుయ్యబట్టారు.

## మేడారం జాతరకు సర్వం సిద్ధం...

మొదటి పేజి తరువాయి

భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌కు దాదాపు 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన పుణ్యక్షేత్రం ఇప్పటికే జనసంద్రంగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఈ జాతరకు పోటెత్తుతున్నారు. ఇప్పటికే గత కొద్ది రోజులుగా దాదాపు 10 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. వనదేవతలైన సమ్మక్క, సారలమ్మల వీరత్వాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ రెండేళ్లకోసారి ఈ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

ఈ ఏడాది జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 251 కోట్లు ఖర్చు చేసింది. 21 శాఖలకు చెందిన 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బందిని, 2000 మంది ఆదివాసీ వాలంటీర్లను భక్తుల సేవ కోసం నియమించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 13,000 మంది పోలీసులను మోహరించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్లతో జాతరను పర్యవేక్షిస్తున్నారు. 1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. జంపన్న వాగు వద్ద 200 మంది గజ ఈతగాళ్లను, 30 వైద్య శిబిరాల్లో 5,192 మంది వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పారిశుద్ధ్యం కోసం 5,000 మంది కార్మికులు, 5,700 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తుల రవాణా కోసం టీజీఎస్ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులను, దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పర్యాటక శాఖ హనుమకొండ నుంచి మేడారానికి హెలికాప్టర్ సేవలను కూడా అందిస్తోంది. రౌండ్ ట్రిప్‌తో కూడిన వీఐపీ దర్శనానికి రూ. 35,999, జాతర ఏరియల్ వ్యూ కోసం ఒక్కొక్కరికి రూ. 4,800 చొప్పున ఛార్జీలను నిర్ణయించారు.

జాతర నేపథ్యం, సంప్రదాయాలు

కాకతీయ పాలకుల పన్నుల విధానాన్ని ఎదిరించి పోరాడిన గిరిజన వీరవనితలు సమ్మక్క, ఆమె కుమార్తె సారక్క (సారలమ్మ)ల శౌర్యాన్ని స్మరించుకుంటూ ఈ జాతరను నిర్వహిస్తారు. కోయ తెగకు చెందిన ఈ తల్లీకూతుళ్లను గిరిజనులు దేవతలుగా కొలుస్తారు. పోరాటంలో అలసిపోయిన సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమయ్యిందని, ఆమె కోసం వెతికిన గిరిజనులకు ఓ వెదురు చెట్టు కింద కుంకుమ భరిణె మాత్రమే లభించిందని స్థానిక కథనం. అప్పటి నుంచి రెండేళ్లకోసారి గిరిజన పూజారులు వెదురు వనంలో ప్రత్యేక పూజలు చేసి, కుంకుమ భరిణె, ఎర్రటి వస్త్రం చుట్టిన వెదురు కర్రను సమ్మక్క ప్రతిరూపంగా భావించి గద్దెల వద్దకు తీసుకువస్తారు. అంతకుముందు రోజు కన్నేపల్లి నుంచి సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠించడంతో జాతర అధికారికంగా మొదలవుతుంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) అమ్మవార్లకు సమర్పిస్తారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఇక్కడి ముఖ్యమైన సంప్రదాయం.

## ముగిసిన హల్వా వేడుక... బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు వాళ్లు బయటికి రారు!

మొదటి పేజి తరువాయి

ఇక ప్రింటింగ్ ప్రారంభమవుతుందని ఈ వేడుక సంకేతాన్నిస్తుంది. ఈ వేడుక ముగిసిన వెంటనే బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న కీలక అధికారులు 'లాక్-ఇన్' పీరియడ్‌లోకి వెళతారు. ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే వరకు వీరంతా బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా పూర్తి ఏకాంతంగా గడుపుతారు. ఫోన్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలకు కూడా దూరంగా ఉంటారు. బడ్జెట్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన, రహస్య సమాచారం బయటకు పొక్కకుండా ఉండేందుకు దశాబ్దాలుగా ఈ కఠిన నిబంధనను పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌదరి అధికారులకు హల్వాను వడ్డించి, శుభాకాంక్షలు తెలిపారు. హల్వా వేడుక అనంతరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రెస్‌ను సందర్శించారు. అక్కడ బడ్జెట్ పత్రాల ముద్రణకు సంబంధించిన తుది ఏర్పాట్లను సమీక్షించారు. బడ్జెట్ రూపకల్పన, ముద్రణ పనుల్లో నిమగ్నమైన సిబ్బందికి, అధికారుల బృందానికి ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ తయారీ ప్రక్రియతో సంబంధం ఉన్న ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు

గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగిస్తూ, ఈసారి కూడా బడ్జెట్ పత్రాలన్నీ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్), పద్దుల కేటాయింపులు (డిమాండ్ ఫర్ గ్రాంట్స్), ఆర్థిక బిల్లు వంటి కీలక పత్రాలన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్' ద్వారా లభిస్తాయి. పార్లమెంటు సభ్యులు, సాధారణ ప్రజలు ఈ యాప్ ద్వారా బడ్జెట్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లపై అందుబాటులో ఉంది. అలాగే, indiabudget.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా పత్రాలను యాక్సెస్ చేయవచ్చు. అయితే, ఫిబ్రవరి 1న పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే ఈ పత్రాలు యాప్‌లో, వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఢిల్లీలో చారిత్రక ఘట్టం.. భారత్-ఈయూ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఖరారు

మొదటి పేజి తరువాయి

ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు, యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

## పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. పార్టీ అనేది సొంతిల్లు వంటిదని, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిదని అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి తగిన సమయం కేటాయించాలని లోకేశ్ సూచించారు. "పార్టీ మన సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. చంద్రబాబు గారికి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికి ఒకసారి పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యకర్తలను కలుస్తున్నారు, శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతున్నారు" అని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర సహకారంతోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగామని, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం

పార్టీ నాయకులు చిన్న చిన్న అలకలు వీడి ఐక్యంగా పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు అలకల వల్ల మనమే నష్టపోతాం. ఏదైనా సమస్య ఉంటే పార్టీలోనే పోరాడాలి" అని హితవు పలికారు. కనీసం 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగితేనే రాష్ట్రాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోగలమని పవన్ కల్యాణ్ కూడా చెప్పారని గుర్తుచేశారు. కూటమిలో చిన్న చిన్న సమస్యలు సహజమని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగాలన్నారు. మన మధ్య విభేదాలు సృష్టించడానికి వైసీపీ ప్రయత్నిస్తుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

పదవిని బాధ్యతగా స్వీకరించాలి


వ్యక్తులు శాశ్వతం కాదని, తెలుగుదేశం పార్టీయే శాశ్వతమని లోకేశ్ స్పష్టం చేశారు. "ఒక వ్యవస్థ కింద మనం అందరం నడుచుకోవాలి. పదవిని బాధ్యతగా స్వీకరించాలి. పార్టీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఒక కార్యకర్తగా పనిచేస్తున్నా" అని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, పార్టీ కార్యక్రమాలను 'మై టీడీపీ యాప్' ద్వారానే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు నిరంతర ప్రక్రియ అని, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. అనంతరం, ఆయన స్వయంగా శిక్షణ తరగతులకు హాజరై, వెనుక వరుసలో కూర్చుని ఒక నిత్య విద్యార్థిలా పాఠాలు వినడం అందరినీ ఆకట్టుకుంది.

స్వయంగా ఆహ్వానం పలికిన మంత్రి లోకేశ్

అంతకుముందు, వర్క్‌షాప్‌కు హాజరైన పార్లమెంట్ కమిటీ సభ్యులకు మంత్రి లోకేశ్ స్వయంగా ఎదురెళ్లి స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. ఇదే సమయంలో, నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటి పేజి తరువాయి




ఈ నెల 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. వచ్చే నెల 16వ తేదీన కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో 52 లక్షల 43 వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 130 మున్సిపాలిటీలు ఉంటే వివిధ కారణాలతో 116 మున్సిపాలిటీలలో మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. కంట్రోల్ రూం నుంచి ఓటింగ్ ప్రక్రియను మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. రూ.50 వేలకు మించి నగదుకు లెక్క చూపవలసి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయని తెలిపారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

మొదటి పేజి తరువాయి

కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో 10 జిల్లాలను ఉద్యాన కేంద్రాలుగా మార్చే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

20 ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళికలు

గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టిందని ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే వాటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. మొత్తంగా 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు, మరో 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీరందించవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ ప్రాజెక్టులు చేపట్టాలని, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లి, పోలవరం-వంశధార నదుల అనుసంధానం చేపట్టవచ్చని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా రాయలసీమ

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను పండించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిందని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన గ్రామీణ రహదారుల నెట్‌వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్, గ్లోబల్ కనెక్టివిటీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ బృహత్తర ప్రణాళికల అమలుకు పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు:

వెలిగొండ ప్రాజెక్ట్, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, పాలేరు రిజర్వాయర్, మల్లెమడుగు లిఫ్ట్-రిజర్వాయర్, శ్రీ బాలాజీ రిజర్వాయర్, కుప్పం బ్రాంచ్ కెనాల్, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు-మేర్లపాక ఎస్-ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, జీడిపల్లి-అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్,, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, కడప, కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు, పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1,011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి..

## మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు. "స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్‌లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు.

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. "1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు" అని కొనియాడారు.

కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. "మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి 'టీం 11' బ్రాండ్ అంబాసిడర్లు" అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం" అని వివరించారు.

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. "మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్‌ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో అంతర్గత సంస్కరణల ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. "పార్టీలో ప్రతి పదవికి టర్మ్ లిమిట్ ఉండాలి. ఒకే వ్యక్తి ఒక పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు ప్రమోట్ కావాలి. ఒక సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్‌బ్యూరో వరకు ఎందుకు రాకూడదు? దీనికోసం పొలిట్‌బ్యూరోలో పోరాడాను" అని తెలిపారు. మహానాడులో తీర్మానించిన 'ఆరు శాసనాలను' పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

## సంతోష్ రావుపై కవిత సంచలన ఆరోపణలు

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ రావుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి సంతోష్ గూఢచారి అని, ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేశాడని ఆరోపించారు. గద్దర్ లాంటి ఉద్యమకారులు ప్రగతిభవన్ బయట పడిగాపులు కాయడానికి కారణం సంతోష్ రావు అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంతోష్ రావును సిట్ విచారణకు పిలవడంపై కవిత స్పందించారు. విచారణ సంగతేమో కానీ ఈ కేసులో ఆయనకు శిక్ష పడుతుందనే నమ్మకం లేదని చెప్పారు. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందేనని అన్నారు. ఇటీవల గంజాయి స్మగ్లర్లు దాడి చేయడంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ సౌమ్యను మంగళవారం కవిత పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎంపీ, కేసీఆర్ సన్నిహితుడు సంతోష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్‌ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభకోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి బావమరిదేనా, కాదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి సోదరులకు ఇదివరకే దోచుకున్నది సరిపోక, హిల్ట్ పాలసీ పేరుతో హైదరాబాద్‌లోని పారిశ్రామిక వాడల్లోని రూ.5 లక్షల కోట్ల విలువైన 9,200 ఎకరాల భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కుంభకోణం, హిల్ట్ పాలసీ వంటి ప్రజాధనాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరామని అన్నారు.

## మండలకేంద్రంలో పద్మశలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ) జనవరి 27.: ధర్పల్లి, సీతాయిపేట గ్రామలకు చెందిన పద్మశాలి సంఘం నూతన కార్యవర్గన్ని సోమవారం ఎన్నుకున్నరు. అధ్యక్షునిగా వినోద్ కుమార్, ఉపాధ్యక్షునిగా సిహెచ్.నరేష్, కార్యదర్శిగా వెల్తురి వైభవ్, కోశాధికారిగా మదసు అక్షయ్, గౌరవ అధ్యక్షుడిగా దాసరి పండరీనాథ్, మహేందర్, అంకం గంగస్వామి, దాసరి గంగాధర్, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు రెండు సంవత్సరాలపాటు పదవిలో ఉండనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పలువురు విరాళాలు అందజేత



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ) జనవరి 27.: ధర్పల్లి మండలకేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీటి సమస్యను పరిష్కరించడనికి హైదరాబాద్ కి చెందిన రంజని దేవిలక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. పాఠశాలలో సర్పంచ్ శ్రీనివాస్, ప్రధానపాధ్యాయులు మురళీధర్ సమక్షంలో వారి బంధువు విష్ణుగౌడ్ అందజేయడం జరిగింది. అలాగే 1983-84పదవ తరగతి పూర్వ విద్యర్థులు కూడ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ఐదు సీలింగ్ ఫ్యాన్లను ప్రధానపాధ్యాయులు మురళీధర్ కి అందజేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాలకు అంకితభావంతో చేసిన ఈ సేవకు దాతలకు సర్పంచ్ శ్రీనివాస్, ప్రధానపాధ్యయులు మురళీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర దేవాలయనికి అండగా నిలిచిన పంచాయతీ పాలకవర్గం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం ఇంచార్జి (నేటి శుభోదయ) జనవరి 27.: ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన నూతన పంచాయతీ పాలకవర్గం పాఠశాల అభివృద్ధికి సమష్టి కృషితో సకల సౌకర్యాల కల్పనకుబాటలు వేసింది. సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, నేతృత్వంలో పది మంది వార్డు సభ్యులు తమ వంతు బాధ్యతగా పాఠశాలకు రంగులు వేయించారు. ప్రాంగణాన్ని అందంగా మార్చి కొత్త రూపునిచ్చారు. గ్రామస్తులు వారిని అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన స్థానిక యువకులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటి ఇంచార్జి (నేటి శుభోదయ) జనవరి 27.: భీంగల్ మున్సిపాలిటీకి చెందిన స్థానిక నాయకులు వేముల భాస్కర్ తో పాటు సుమారు వంద మంది యువకులు సోమవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భీంగల్ లో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని ఆయన విమర్శించారు.

## భక్తుల సౌకర్యార్థం స్వంత ఖర్చులతో బోరుబావి తవ్వించిన కుర్దుల్ పేట్ గ్రామస్తుడు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 27.: సిరికొండ మండలంలోని ఏడు కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అడవుల్లో వెలిసిన పర్వతవర్ధిని సహిత లొంక రామ లింగేశ్వర స్వామి మహాక్షేత్రం (లొంక) యందు విచ్చేసే భక్తుల సౌకర్యర్థం సోమవారం కుర్ధుల్ పేట్ గ్రామనికి చెందిన కాటం రాజవ్వ-పెద్ద నర్సయ్య కుమారుడు కాటం శ్రీనివాస్ లావణ్య, వారి పూర్తి ఖర్చులతో అన్నప్రసాద వితరణ షెడ్డు వద్ద బోరుబావి తవ్వించడం జరిగిందిని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కాటం శ్రీనివాస్ లావణ్య దంపతులను శాలువతో సన్మానించి భక్తుల సౌకర్యర్థం బోర్ వేయించినందుకు, వారికి వారి కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపి పర్వత వర్ధిని సహిత లొంక రామ లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళల ఉండలని ఆలయ అభివృద్ధి కమిటీ వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు యెన్నం రాజారెడ్డి, కట్టజి లింబాద్రి, గురిజల గంగన్న, బాడల సురేష్, బాలురెడ్డి, కల్లోల మధు, ప్రశాంత్, కొలిపాక సుమన్, యెన్నం గంగయ్య, కుర్దుల్ పేట్ గ్రామస్తులు ప్రభాకర్, ప్రశాంత్, విన్ను, చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### "కుత్బుల్లాపూర్ నియోజకవర్గ " 280 డివిజన్



**(నేటి శుభోదయ):** భూదేవి హిల్స్ కాలనీ లో ఘనంగా జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు . ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా జగద్గిరిగుట్ట సిఐ బి. వెంకటేశం గారు ఎస్ ఐ అప్పారావు గారు పాల్గొని త్రివర్ణం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల శ్రేయస్సు కోరే మేడ్చల్-మల్కాజిగిరి ఎస్సి సెల్ కన్వీనర్ కావాలి చెన్నయ్య గారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భూదేవి హిల్స్ ప్రెసిడెంట్లు శ్రీకాంత్ రెడ్డి గారు, సురేష్ గారు ,శివ గారు , ఇతరులు సత్యనారాయణ రావు, జిహెచ్ఎంసి యాదగిరి, శేఖర్ గౌడ్, కృష్ణ అభిలాష్, మహేష్ గౌడ్, మరియు మహిళలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మారథాన్ అంబాసిడర్ గా వేల్పూర్ వాసి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ ఇంచార్జ్ (నేటి శుభోదయ)జనవరి 27.: భీంగల్ మండలం వేల్పూర్ గ్రామానికి చెందిన గుగ్గిల అశోక్ సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించిన ఎగ్జామ్ టన్ 10 కిలోమీటర్ల పరుగుపందెంలో రాష్ట్ర మరథన్ అంబాసిడర్ గా ఉండి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను మోడల్ మెమొంటతో సత్కరించారు. ఆయన ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తుంటారు.

## మండలంలోని వివిధ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండల ఇంచార్జి (నేటి శుభోదయ) జనవరి 27.: ధర్పల్లి మండలకేంద్రంలో గల ఎంపీడీవో, తహసిల్దార్, కార్యాలయంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, మహిళ సమక్య, వివిధ కార్యాలయంలో మరియు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, సంఘాలల్లో మరియు అన్ని గ్రామాల అవరణంలో గల పంచాయతీ కార్యాలయంలో అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతపలన చేశారు. మండల ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్, పంపిణీ చేశారు. అలాగే మండలంలో ఎన్నికల విధుల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన పది మంది బిఎల్ఓ లను ప్రభుత్వం సత్కకరించింది.గణతంత్ర దినోత్సవ సందర్భంగ రాష్ట్ర ఎన్నికల సంఘం పంపిన ప్రశంస పత్రాలను తహసిల్దార్ శాంత అందజేశారు. మండలంలో 35 మంది బిఎల్ఓల్లో ఉత్తమ సేవలు అందించిన 10 మంది బిఎల్ఓ లను ఎలక్షన్ కమిషన్ ఎంపిక చేసిందిని ఆమె తెలిపారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ జరిగాయి. ఎంపీడీవో లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రాజ్యాంగ స్పూర్తితో ప్రతి ఒక్కరు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే మండలకేంద్రంలోని సబ్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించరు. విద్యుత్ శాఖ ఏఈ రూపుసాయి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఈ మాట్లాడుతు రాజ్యాంగన్ని గౌరవించాలని దేశ అభివృద్ధిలో పలుపంచుకోవలని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025 సంవత్సరంలో పదవ తరగతిలో టపరులుగా నిలిచిన ఫస్ట్ ర్యాంకర్ ఎం.నరేష్ కు రూ.1500, 2అ౦ ర్యాంకర్ కళ్యాణ్ కు రు.1000 అందజేశారు. గత 18 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడనికి టాపరులకి ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు దాతగా శ్రీనివాస్ అని తెలిపారు. అలాగే మండలంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు కూడ నిర్వహించరు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సంఘ సభ్యులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.బాపూజీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహిసిల్దర్ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, ఏఈ బాబురావు, లైన్ మెన్ ప్రవీణ్, దాస్, మనసు, రవి, పోలీస్ శాఖ సిబ్బంది సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# కష్టాలు మాకే!... కన్నీళ్లు మాకే!...


### పోలవరంప్రాజెక్టు రాష్ట్రానికి వరం!... మరి నిర్వాసితులకు శాపంగా మారనుందా?!... సిరిసంపదలకొలువు!... బంగారం పండే భూములు!... సర్వంకోల్పోతున్ననిర్వాసితులు!...



వి.ఆర్.పురం,జనవరి27(నేటి శుభోదయ ప్రతినిధి): కష్టాలు మాకే!కన్నీళ్లుమాకే! పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒకవరం,మరి నిర్వాసితులకు శాపంగా మారనుందా? సిరిసంపదల కొలువు,బంగారంపండే భూములు సర్వం పోలవరం ప్రాజెక్టులో ముంపునకుగురౌతున్నాయి.సర్వం కోల్పోతున్నారు. నష్టపరిహారం



ఇవ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పుట్టిపెరిగిన ఊర్లలో ఒకరికి ఒకరు సంబంధం లేకుండా వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిర్వాసితులకు ప్రభుత్వం ఏమిచ్చినా తక్కువే! స్నేహితులను ఇవ్వగలదా?శ్రేయోభిలాషులను ఇవ్వగలదా?ఏవ్వారినీ ఇవ్వలేదు.ఇది 100%నిజం, ఈగాలి, ఈనీరు,ఈ వాతావరణం, ఈపలకరింపులు,కల్మషంలేని బాంధవ్యాలు మనుషులు,ఇక్కడే సాధ్యం.పరిహారం ఇవ్వాలంటే సవాలక్ష సర్వేలు,పేర్లురాకపోతే ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు,సర్వేలపేరుతో తప్పులు ఉద్యోగులే పేర్లు తప్పుగా రాస్తారు.వాటినిమార్చేందుకు పనులుమానేసి,కాళ్ళు చెప్పులు అరిగేలా తిరిగినా!మార్చరు.వారు చేసేతప్పులు చెప్పుకుంటూ పోతే ఈరోజంతా సరిపోద్ది.పోలవరం ప్రాజెక్టుకోసంసర్వంత్యాగంచేస్తే కష్టాలు,కన్నీళ్ళుతప్ప మాకుమిగిలేది శూన్యం.బంగారం పండే భూములు,నిరంతరం పనులుదొరికే మాఊర్లు(గ్రామాలు) విచారణ లేని జీవితాలు,చుట్టూ జీవనాధులు, అహాహ్లాదానికి కేరాఫ్ గానిలిచే స్వచ్ఛమైన!గాలి, నీరు,అద్భుతమైన అడవులు,కనువిందు చేసే పాపికొండలు,ప్రకృతి సౌందర్యానికి నెలవు! మాపల్లెలు,ఇంకాఏం కావాలి? ఇవన్నీ ఇవ్వాగలరా! ఇవ్వకపోగా!ఇంటి సర్వేలు, ఆర్-ఆర్, సర్వేల పేరుతో మానసికంగా చంపేస్తున్నారు. మనోవేదనతో కృంగికృశించేలాచేసి మనశ్శాంతి లేకుండాచేస్తున్నారు.






ఆధార్ కార్డులో తప్పులు,రేషన్ కార్డులో తప్పులు బర్త్ సర్టిఫికెట్ లో తప్పులు, ఇవన్నీఎవరు చేశారు.ఆలోచన చేయండి.గిరిజనులు ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ!ప్రదక్షిణలు అమాయకులు ఏంచేస్తారు. చెప్పండి. అధికారులుమాట వినరు, పనిచేయరు. ప్రతీపనికి కడితే ఏలా?ప్రభుత్వం వారు ఇచ్చే ఆర్అర్, ఫ్యాకేజీ,వరదలు చుట్టు ముట్టిన సందర్భంలో? దోమలు వృద్ధిచెంది, ఒక ఇంట్లో రెండుసార్లు డెంగ్యూ జ్వరంవస్తే సమాప్తం.ఇదిప్రభుత్వ పెద్దలకు తెలియదా? పోలవరంప్రాజెక్టు కోసం ఇంత త్యాగంచేస్తే సర్వేల పేరుతో నరకం చూపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ మాట్లాడే తీరువేరు.రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడేతీరువేరు.అధికారులు తీరు,మరోలా నిర్వాసితుల కష్టాలు తీర్చేఅధికారి కావాలి, రావాలి!మానవత్వం, సమానత్వం, మూర్తీభవించేలా నిర్వాసితులను ఆదుకోవాలి, ఎనక నుంచి ఏనుగులు పోయినా పర్వాలేదు, కానీ ముందు నుండి చీమలు కూడా పోవద్దనే సంధంగా అధికారులు వ్యవహారించే తీరు నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేస్తుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,జల వనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడు,చొరవ చూపాలని,జిల్లా కలెక్టర్ కు కఠినమైన ఆదేశాలు,స్వతంత్ర ప్రతిపత్తి,ఇవ్వాలని, నిర్వాసితులను కన్ఫ్యూజ్ చేయకుండా,పైఅధికారుల పర్యవేక్షణతో, మధ్యవర్తులులేకుండా!కనీసం నిర్వాసిత గ్రామాలకు వెళ్లేముందు నిర్వాసిత గ్రామాల్లో అన్నీవసతులు కల్పించాలని,ఇక్కడఅందరూ నిరుపేదలే ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జంగిలోడి తండ సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 27.: సిరికొండ మండలం జంగలోడి తండ గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగాధర్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ తో పాటు పలువురు వార్డు సభ్యులు పార్టీలో చేరడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్లో ధర్పల్లి మండల వాసి నియామకం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ)జనవరి 27.: ధర్పల్లి మండలం గోవిందపల్లి గుడి తండా గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ ఎం.హరిచంద్ నాయక్ కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ లో నియమితులయ్యారు. హైకోర్టు పరిధిలో కేంద్ర ప్రభుత్వ తరపున వివిధ కేసులు, పిటిషన్లు, నిర్వహిస్తూ న్యాయ పరిరక్షణను సమర్థంగా అందించే బాధ్యతను ఆయన నిర్వహించనున్నారు. న్యాయ రంగంలో అనుభవం, నిష్ఠ, న్యాయ నైపుణ్యం, సమర్థ వాదన శైలి ఆయనకు ఉందని స్థానికులు తెలిపి ఆయనను అభినందించారు.

## పేదలకు సేవలందిస్తున్న భీంగల్ మహిళకి అవార్డు అందజేత

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ



(నేటి శుభోదయ) జనవరి 27.: భీంగల్ మండలానికి చెందిన అంకం జ్యోతికి హానర్ డైమండ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు రోటరీ వోకేషనల్ ఎక్సలెన్స్ సేవా భారతి అవార్డును రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అందజేశారు. గత 15 సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో రోడ్డుపై ఉండే పేదలకు అన్నం, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ రోడ్డుపై వదిలేసిన వారిని వృద్ధాశ్రమంలో చేర్పించడం లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ గారు చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దత్తు తెలిపిన కర్కనాగరాజు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి జనవరి 27, 2026.: గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ అధ్యక్షులు, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఈ రోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ గారు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు కూకట్పల్లి నియోజకవర్గం నుండి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన నిరంకుశ వైఖరితో కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజాస్వామ్యం లేకుండా నామినేటెడ్ వ్యవస్థతో కంటోన్మెంట్ ప్రజలపై చేస్తున్న రాచరిక పాలనకు వ్యతిరేకంగా, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో గత 7 రోజులుగా కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి వెళ్లి తమ సంఘీభావాన్ని తెలియజేసి, కంటోన్మెంట్ ప్రాంత ప్రజల బాధ్యతను,వారి అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పి, నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కంటోన్మెంట్ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని కేంద్రం లోని బిజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల గొంతును ఢిల్లీ వరకు చేరేలా కృషి చేస్తున్న గణేష్ గారిని అభినందించారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుని వారి దీక్షకు సంఘీభావం తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వద్దే నాగార్జున,కర్కమహేష్, రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న

### గోకవరం ఏపీఎం జయంతి రాజు.



నేటిశుభోదయ-గోకవరం.: తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా గోకవరం ఏపీఎం అణుకు జయంతి రాజు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతమైన సేవలను ప్రజలకు అందిస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిలా నిరంతరం సేవలందిస్తున్నటువంటి జయంతి రాజు సేవా పురస్కాలు అందుకోవడం చాలా సంతోషం. గోకవరంలో ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది. జయంతి రాజు ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,నాయకులు, సహచర తోటి ఉద్యోగస్తులు,అభినందించారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న

## గోకవరం సీసీ సత్యనారాయణ



నేటిశుభోదయ-గోకవరం.: తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా గోకవరం సి.సి. తుమ్మ సత్యనారాయణ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుత మైన సేవలను ప్రజలకు అందిస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిలా నిరంతరం సేవలందిస్తున్నటువంటి సత్యనారాయణ సేవా పురస్కాలు అందుకోవడం చాలా సంతోషం. గోకవరంలో సీసీ గా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది. సత్యనారాయణ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,నాయకులు, సహచర తోటి ఉద్యోగస్తులు, అభినందించారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న

## గోకవరం ఎం.ఈ ఓ.చిమ్మరాజు దొర.



నేటిశుభోదయ-గోకవరం.: తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మేఘా స్వరూప్ చేతుల మీదుగా గోకవరం మండల విద్యాశాఖ అధికారి ఎం. చిమ్మరాజు దొర ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం లో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతమైన సేవలను విద్యాశాఖకు అందిస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిలా నిరంతరం సేవలందిస్తున్నటువం చిమ్మరాజు దొర సేవా పురస్కాలు అందుకోవడం చాలా సంతోషం. గోకవరంలో విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది. చిమ్మరాజు దొర ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,నాయకులు, సహచర తోటి ఉద్యోగస్తులు,అభినందించారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ గారు ఆదేశం



నేటి శుభోదయ 27 జనవరి పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ స్క్రీన్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా మెరుగుదలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ పథకం కింద 29 కోట్ల రూపాయలతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ప్రాజెక్టు విస్తరణలో భాగంగా 186 కోట్ల రూపాయల యూఐడిఎఫ్ నిధులకు సంబంధించి మరో పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గారు చేతుల మీదుగా శంకుస్థాపన టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జీవీ గారు అధికారులకు సూచించారు. అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి, గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. వినుకొండ ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఎండాకాలంలో నీటి ఎద్దడి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



బోనకల్ , జనవరి 27 :: **(నేటి శుభోదయ):** రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని బోనకల్ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉపసర్పంచ్ కొండ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా బోర్లు, మోటార్లు, పైప్?లైన్లను పరిశీలించి మరమ్మత్తులు చేయించడం, నీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది. అలాగే పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఎండాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముందుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ,గ్రామాభివృద్ధి, ప్రజల సౌకర్యమే మా లక్ష్యం" అని తెలిపారు. బోనకల్ ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుండి షిరిడి సాయిబాబా మందిరం వరకు మంచినీటి సరఫరా అందడం లేదని, అటువైపు కూడా మంచినీరు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపట్టి మరమ్మత్తులు చేస్తున్నట్లు వారు తెలిపారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులచే సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించారు. గ్రామస్తులు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ , పంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, వార్డు సభ్యులు మరిదు శేష, అంతోటి శ్రీను, అంతోటి సునీత, షేక్ నాగుల్ మీరా, ఉప్పర శీను, జరుపుల లావణ్య, షేక్ నౌషిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్కాజ్‌గిరి జెడ్పీ బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మల్కాజ్‌గిరి, జనవరి 26: **(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా ప్రారంభమైంది. 1967 నుంచి 2025 వరకు ఎస్ఎస్‌సీ పూర్తిచేసిన వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమ్మేళనాన్ని స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఘనత జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి గారిదేనని పూర్వ విద్యార్థులు కొనియాడారు. దూర ప్రాంతాల నుంచి సైతం కష్టపడి వచ్చిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ, పాత స్నేహితులను కలుసుకుని, తమకు మార్గదర్శకులైన గురువులను ఘనంగా సత్కరించారు. ఆటపాటలు, నృత్య కార్యక్రమాలతో ఉత్సాహభరితంగా సాగిన ఈ సమ్మేళనం చివరి వరకు ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఇలాంటి సమ్మేళనాలు భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే ప్రేరణగా నిలుస్తాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు, సహోద్యోగులు, స్నేహితులందరికీ మళ్లీ కలుసుకునే అవకాశం కల్పించినందుకు గర్ల్స్ పాఠశాల హెచ్‌ఎం సరస్వతి గారికి పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వాజ్‌పేయి నగర్ ఆర్‌యూబీ, సఫిల్‌గూడ సబ్‌వే పనులకు శంకుస్థాపన - రెండేళ్లలో పూర్తి చేస్తాం

## - ఎంపీ ఈటల రాజేందర్



నేరేడ్‌మెట్, జనవరి 27: **(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ప్రజల చిరకాల కోరికగా ఉన్న రైల్వే అండర్‌బ్రిడ్జి, సబ్‌వే నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన



జరిగింది. వాజ్‌పేయి నగర్ రైల్వే గేటు స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి, సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రైల్వే అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.80.47 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గతంలో కేంద్రం--రాష్ట్రం సంయుక్త నిధుల విధానం వల్ల అనేక రైల్వే ప్రాజెక్టులు ఆలస్యం అయ్యాయని, అయితే 2022లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని రైల్వే ప్రాజెక్టులకు పూర్తిస్థాయి నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించే విధానాన్ని అమలు చేసిందని చెప్పారు. దాంతోనే హైదరాబాద్ పరిధిలో అండర్ బ్రిడ్జిలు, పాదచారి వంతెనల నిర్మాణాలకు వేగం పెరిగిందన్నారు. రోజుకు లక్షల వాహనాలు ప్రయాణించే ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే నగర పరిధిలో వందకు పైగా ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, పాదచారి వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామని తెలిపారు. రెండో దశ నగర రైలు మార్గాల పనులకు వెయ్యి కోట్లకు పైగా ఖర్చు అయ్యిందని, రాష్ట్రం నుంచి రావాల్సిన వాటా రాకపోయినా రైల్వే శాఖే మొత్తం నిధులు భరించి పనులు పూర్తి చేసిందన్నారు. ప్రజల కోణంలోనే తాను పనిచేస్తానని, పదవులు శాశ్వతం కావని ప్రజలే శాశ్వతమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సూచించిన అభివృద్ధి పనులన్నింటికీ పూర్తి సహకారం అందిస్తామని, ఈ బ్రిడ్జిలను రెండేళ్లలో పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని



హామీ ఇచ్చారు. సభలు బలప్రదర్శన వేదికలుగా మారకూడదని, పరస్పర గౌరవంతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని సూచించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోనూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జ్ఞానం రాజ్యలక్ష్మి, శ్రవణ్ కుమార్, మీనా ఉపేందర్ రెడ్డి, గున్నల సునీత శేఖర్ యాదవ్, కొంతం దీపిక నరేష్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత యాదవ్, సబితా కిషోర్ గౌడ్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాల కృష్ణ, అదనపు డివిజన్ మేనేజర్ కే. ముత్యాల నాయుడు, రామారావు, దక్షిణ మధ్య రైల్వే ప్రజాసంబంధాల అధికారి శ్రీధర్ రావు, ఉప ప్రధాన మేనేజర్ ఉదయ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

## తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

## దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

## మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం




ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక,




ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## రోడ్ల విస్తరణతోనే సుందర నగరం

## నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర





వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక



సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విషాదంలో అండగా నిలిచిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని దేవునిగుడితాండ గ్రామానికి చెందిన కెతావత్ కోట్య మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషాద వార్తను గ్రామ ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, కుటుంబానికి తలెత్తిన ఈ అనూహ్య విషాదాన్ని తట్టుకునేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మానవత్వంతో ముందుకొచ్చి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగాత హన్మంత్, ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు శ్రీను, లక్ష్మి, దశరథ్, దేవిదాసు, రుక్మణ్, బుజ్జి జయరాం, శంకర్, అంజమ్మ లక్ష్మణ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పుతూ అందరూ సంఘీభావం తెలిపారు.


## ఉపాధి హామీ పథకంలో పేర్ల మార్పు పేదల పొట్ట కొట్టడమే: సీపీఎం ధ్వజం..



కూనవరం:-జనవరి 27: (నేటి శుభోదయం) ప్రభుత్వాలు చట్టాలను సవరిస్తూ, పథకాల పేర్లు మారుస్తూ పేద కూలీల నోటికాడ కూడును లాగేస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మండలంలోని అభిచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను, మరో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్యతో కలిసి ఆయన సందర్శించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు.రాంజీ పథకం వద్దు.. గాంధీ పథకమే ముద్దు!ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ, దశాబ్దాలుగా పేదలకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం, 'రాంజీ ఉపాధి హామీ పథకం' పేరుతో కూలీల హక్కులను కాలరాయాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈ కొత్త విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన హెచ్చరించారు.కూలీల గొంతు నొక్కుతున్న 'ఫేస్ అటెండెన్స్'అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను పట్టించుకోకుండా, సాంకేతికత పేరుతో కూలీలను వేధిస్తున్నారని నేతలు విమర్శించారు. ఎండ తీవ్రతను పరిగణనలోకి తీసుకోకుండా రెండు పూటల ఫేస్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.గిరిజన రైతులకు అన్యాయం: సాగు చేసుకుంటున్న ప్రతి గిరిజన పేద రైతు భూమిని ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి చేయాలని, అప్పుడే వారికి నిజమైన ఆర్థిక భరోసా లభిస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వాలు పేర్ల మార్పు మీద ఉన్న శ్రద్ధ, పేదల కడుపు నింపడం మీద చూపాలి. క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించి కూలీల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం.మేకల నాగేశ్వరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో స్థానిక కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం మరియు ఉన్నతాధికారులు స్పందించి, గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిర్వహణలో ఎదురవుతున్న అవరోధాలను తొలగించాలని కోరుతున్నారు

## కేశంపేటలో భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల

### సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ



కేశంపేట,నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలో ఉన్న ధవళగిరి గుట్టపై వెలసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఆహ్వానం పలుకుతూ గోడపత్రికను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం బొజ్జం సంతోష్ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఆలయ కమిటీ చైర్మన్ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యక్షులు పిల్లి అమరేష్, మాజీ సర్పంచ్ ఒ ఎంపీటీసీ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ కాట్రావత్ రాజు, వార్డు సభ్యులు తదితర ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు. ధవళగిరి గుట్టపై కొలువైన శ్రీనివాసుడు భక్తుల కష్టాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. రానున్న బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృప పొందాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా వైరా పట్టణ విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం



వైరా, నేటి శుభోదయ ::: శ్రీ దత్త సాయి కళ్యాణ మండపంలో వైరా పట్టణ మున్సిపాలిటీలో గల విశ్వబ్రాహ్మణులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం గురించి ప్రతిపాదనలు తీసుకొచ్చి నిర్ణయం తీసుకున్నారు. అందుకు సంబంధించిన స్థలం వైరా అయ్యప్ప గుడి ప్రక్కన (దిద్దుపూడి)రోడ్ లో 200 గజాలు కొనుగోలు చేసి ఈనెల ఐదో తేదీన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తదుపరి ఆలయ నిర్మాణం ఎలా చేపట్టాలని చర్చలు జరుపుకున్నారు. మొట్టమొదటగా ఆ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పూజలు నిర్వహించి అందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని తదనంతరము ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వైరా స్థానికుడు ప్రత్యేక ఆలయ నిర్మాణ కమిటీని అలాగే ట్రస్ట్ కమిటీని ఎన్నుకొని ప్రమాణ స్వీకారాలు నిర్వహించారు. ఇందులో ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మనుగా బ్రహ్మశ్రీ రుద్రాక్షల నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ బండారు అనంతాచారి, కోశాధికారి బ్రహ్మశ్రీ తూమాటి వీర బ్రహ్మ చారి, పదిమంది పాలక మండలి సభ్యులుగా అలాగే ఆలయ నిర్మాణ కమిటీగా అధ్యక్షులు బ్రహ్మశ్రీ తూమాటి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రహ్మశ్రీ



ఇందూరు షణ్ముఖా చారి, కోశాధికారి బ్రహ్మశ్రీ కొణపర్తి నరసింహ చారి, కార్యదర్శులుగా బ్రహ్మశ్రీ చింతోజు నాగేశ్వరరావు, బ్రహ్మశ్రీ రంగు రూపాచారి, బ్రహ్మశ్రీ రంగు శ్రీనివాసరావు, బ్రహ్మశ్రీ సజ్జనపు పర్వతాచారి, ఆలయ కమిటీ సభ్యులు, ఎలగందుల రమణాచారి, రంగు రత్నభూషణాచారి, రామడుగు వెంకటాచారి, తాటికొండ నాగేశ్వరరావు, సంబోజు శోభనాచారి, చిట్టోజు నాగేశ్వరరావు, దోనోజు కృష్ణ, దోనోజ్ వెంకటాచారి, జగ్గారపు వెంకటేశ్వర్లు, బండారు నరసింహాచారి, ఉరిమెళ్ళ విశ్వనాథ్ ,సజ్జనపు సత్యనారాయణ, రంగు వెంకట నరసింహారావు, యలగందుల స్వరూపుకుమార్, మోదేపల్లి నరేంద్ర, పబ్బోజు రమేష్ చారి, మహిళా ప్రతినిధులు ఇందూరు సర్వమంగళా దేవి, రంగు శ్రీలత, మండలోజు పద్మ, చింతోజు సీత, రంగు రోజా, మోదేపల్లి నిర్మల, ఆలయ ప్రధాన అర్చకులు రంగు పాపాచార్యులు, అధిక సంఖ్యలో మహిళలు,విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్ 'ఎట్ హోమ్' వేడుకలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి

### విద్యా రంగంలో త్రివేణికి దక్కిన అరుదైన గౌరవం




హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి విద్యా సంస్థలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లోక్ భవన్‌లో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఎట్ హోమ్' కార్యక్రమానికి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కి ప్రత్యేక ఆహ్వానం అందింది. సోమవారం సాయంత్రం లోక్ భవన్ లాన్స్‌లో జరిగిన ఈ విశిష్ట వేడుకలో డాక్టర్ వీరేంద్ర చౌదరి పాల్గొని, గవర్నర్ ఆత్మీయ విందులో భాగమయ్యారు. రాష్ట్ర ప్రథమ పౌరుడి సమక్షంలో, పలువురు ప్రముఖులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం త్రివేణి విద్యా సంస్థల నిరంతర కృషికి, విద్యా ప్రస్థానానికి దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ " గవర్నర్ నుండి ఈ ఆహ్వానం అందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. ఇది త్రివేణి కుటుంబ సభ్యులందరి సమిష్టి కృషికి దక్కిన ఫలితం. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఇటువంటి అపురూపమైన ఘట్టాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల త్రివేణి విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## గురుకుల డిగ్రీ కళాశాల సిబ్బంది కి ఉత్తమ పురస్కారాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు ఎకనామిక్స్ అధ్యాపకురాలు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సునీత కి బెస్ట్ లెక్చరర్ గా, టి.శశికళ



కామర్స్ అధ్యాపకురాలు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కి ఎన్ ఎస్ ఎస్ లో ఉత్తమ సేవలను అందించినందుకుగాను డిస్టిక్ లెవెల్ లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీత వారిని అభినందించారు. ముందు ముందు తమ కళాశాల బృందానికి ఇంకా చాలా పురస్కారాలను అందుకోవాలని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాలబోయిన ను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 58వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు వాలబోయిన వెంకటేశ్వర్లు ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. 58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై కాల్ ఫ్యాక్చర్ అయిందని తెలుసుకొని వారి స్వగృహం కు చెరుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అయిన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం మున్సిపల్ నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డివిజన్ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఎస్టీ హాస్టల్ వంటకారుడికి బెస్ట్ కుక్ అవార్డు



రాథోడ్, విజయవాడ, జనవరి 26 :: **(నేటి శుభోదయ):** జగ్గయ్యపేటలోని ఎస్టీ హాస్టల్లో పనిచేస్తున్న వాంకుడోత్ శ్రీనుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకుగాను బెస్ట్ కుక్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ సాయి చేతుల మీదుగా విజయవాడలో సోమవారం శ్రీనుకు అవార్డును అందజేశారు. విద్యార్థులకు పోషకాహారం, నాణ్యమైన భోజనం అందించడంలో చూపిన నిబద్ధత, శుభ్రతతో కూడిన వంటకాలు తయారు చేయడాన్ని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వాంకుడోత్ శ్రీను మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. శ్రీనును మరి కొంతమంది అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులపై సస్పెన్షన్ ఎత్తివేత



**ముత్తారం:నేటి శుభోదయ-27: ముత్తారం మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పార్టీ విధివిధానాలకు వ్యతిరేకంగా పనిచేయడంతో అధిష్టానం ఆదేశానుసారం వారిని సస్పెండ్ చేశారు.తిరిగి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని సీతంపేట,ఖమ్మం పల్లి,పోతారం,మచ్చుపేట,మైదంబండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై సస్పెన్షన్ ఎత్తివేశారు.ఇకపై వారంతా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు.**

## జాతీయస్థాయి పోటీలకు విజ్ఞాన్ విద్యార్థి

### నెట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పెత్తుల విద్యార్థి

### అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలి విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి .



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 27: ఇబ్రహింపట్నం పరిధిలోని ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ లో





జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పెత్తుల గ్రామానికి చెందిన చిలుకల సత్తయ్య కుమార్తె లిఖిత విజ్ఞాన్ హైస్కూల్ లో చదువుతూ క్రీడలలో రాణించడం వల్ల జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 28 నుండి 31 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి యు/17 నెట్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర టీం కి ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి మాట్లాడుతూ, అమ్మాయిలు చదువులతో పాటు అన్ని రంగాలలో రాణించేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది అని తెలిపినారు. మా విజ్ఞాన్ హై స్కూల్లో విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహించడం జరుగుతుంది. క్రీడలలో విద్యార్థులకు నైపుణ్యాన్ని ప్రదర్శించేటట్లు చేస్తున్న పీఈటి రాజశేఖర్ ని అభినందించడం జరిగింది.

## రావుట్లలో రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవలు ఏర్పాటు








నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటి శుభోదయ)జనవరి 27.: సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో గడి మాకుల రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఫిబ్రవరి 01 ఆదివారం నుండి ఫిబ్రవరి 02 సోమవారం రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి మరియు దేవాలయ కమిటీలు తెలిపారు. మొదటి రోజున అఖండ దీపారాధన, ఆదిమూల మహాగణపతి పూజ, రుద్రాభిషేకం, ధ్వజపతకం, నవగ్రహ పూజ, రుద్ర హోమం, బలిదానం, మధ్యహ్నం 12 గంటల సమయంలో అన్నదాన కార్యక్రమం, సాయంత్రం రథోత్సవం, భజన కార్యక్రమలు నిర్వహించనున్నారు. రెండవ రోజు సోమవారం నాడు ఉదయం స్వామివారి రుద్రాభిషేకం, అన్నపూజ, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించునున్నారు. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామ అభివృద్ధి మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలిపారు.

## రూరల్ ఎమ్మెల్యేను కలిసిన గడ్డమీద తండా సర్పంచ్ పాలకవర్గం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నీటి శు భోదయం)జనవరి27.: సిరికొండ మండలం గడ్డమీద తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతవత్ రాంసింగ్ నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాద పూర్వకంగ కలవడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డమీద తండ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి, రోడ్లు తాగునీరు, డ్రైనేజీ, అభివృద్ధికి సహకరించలని కోరడం జరిగింది. ఈ సమస్యలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగ స్పందించి, గడ్డమీద తండ గ్రామ అభివృద్ధికి పూర్తి సహకరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, తండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు నాయక్, బట్టులక్ష్మణ్, మెగవత్ మంగ్యా, కాశీరాం, మెట్టుమర్రి తండ మాజీ సర్పంచ్ కేతవత్ బాల్ సింగ్, లకుపతి తదితరులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ను సన్మానించిన డి ఎం హెచ్ వో బృందం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మంగళవారం 15వ ఆర్థిక సంఘ, మున్సిపల్ సాధారణ నిదులతో రూ 243.00 లక్షల తో 36వ డివిజన్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయ , మార్కెటింగ్ , కో-ఆపరేటివ్ , చేనేత అండ్ జౌళి శాఖామాత్యులు) హాజరై ప్రారంభించిన అనంతరం డి ఎం హెచ్ వో బృందం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ను సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు , డివిజన్ నాయకులకు, ప్రజలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వో డాక్టర్ రామారావు , డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ వేణుగోపాల్ , అడిషనల్ డి ఎం హెచ్ వో చందు నాయక్ , పి ఓ ఎన్ హెచ్ ఎం డాక్టర్ బిందు శ్రీ , పి ఓ డాక్టర్ అరుణ, యూపీహెచ్ యం ఓ డాక్టర్ దేవిశ్రీ , డాక్టర్ నిహారిక , బీడీకే యం ఓ అమినా నాజ్ , సూపర్వైజర్స్ జైపాల్ , రజిని యూపీహెచ్ స్టాఫ్ అండ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

## సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావు ని పరామర్శించిన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు



ఖమ్మం,నేటి శుభోదయ ::: సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావు ని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించింది. ఇటీవల శ్రీనివాస రావు అమ్మ గారైన కమఠం సత్యవతి మరణించారు. విషయం తెలుసుకున్న డబ్ల్యూజేఐ ప్రతినిధులు యూనియన్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటికి వెళ్ళి శ్రీనివాస రావు తో పాటు ఆయన సోదరుడు కమఠం రఘు లను పరామర్శించారు. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావు ని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, సభ్యులు కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు వున్నారు.

# కమ్యూనిస్టు కురువృద్ధుడు, సీనియర్ జర్నలిస్ట్ గూడపాటి సువిశ్వేశ్వరరావు మృతి

## నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర నాయకులు... పాత్రికేయ సంఘాల నేతలు

## పోరాటయోధుడు విశ్వేశ్వరరావు మృతి బాధాకరం: గుడివాడ ఎన్జీవో నేతలు



గుడివాడ, జనవరి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ కమ్యూనిస్టు నేత, సీనియర్ జర్నలిస్టు గూడపాటి సువిశ్వేశ్వరరావు (97) మంగళవారం ఏరుకపాడులోని తన స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. తన15వ ఏటనే సిపిఐలో చేరిన సువిశ్వేశ్వరరావు 80 ఏళ్లుగా ఆ పార్టీకి క్రియాశీలక సేవలు అందించారు. ఒకవైపు పార్టీలో, ఏఐటీయూసీ కార్మిక సంఘంలో చురుగ్గా పనిచేస్తూనే, మరోవైపు పార్టీ అనుబంధ పత్రిక అయిన విశాలాంధ్ర సంపాదకుడుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్న సువిశ్వేశ్వరరావు మంగళవారం కన్నుమూశారు. ఆయన పెద్ద కుమారుడు విశాలాంధ్ర రాజుగా గుడివాడ ప్రజలకు సుపరిచితులు, చిన్న కుమారుడు ప్రకాష్ గుడివాడ సిపిఐ కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు.సువిశ్వేశ్వరరావు భౌతికకాయానికి సిపిఐ రాష్ట్ర నాయకులు మరియు పాత్రికేయ సంఘాలు, గుడివాడ ఎన్జీవోస్ అసోసియేషన్, కార్మిక సంఘాల నాయకులు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. దశాబ్దాలుగా ప్రజా సమస్యలు, ఉద్యోగుల సమస్యలపై చేసే పోరాటాల్లో సువిశ్వేశ్వరరావు ఎన్నో పోరాటాలు చేశారని, ఆయన మృతి బాధాకరమని గుడివాడ ఎన్జీవో అసోసియేషన్, నాయకులు అన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రజాప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుంది...

## ట్రై సైకిళ్లు పంపిణీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




బోనకల్,జనవరి 27 :: **(నేటి శుభోదయ):** ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే దివ్యాంగుల సంక్షేమానికి రూ.100 కోట్లను ఖర్చు చేసినట్లు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేగల వేలాద్రి,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఎక్స్ జిల్లా కమిటీ సభ్యులు ఉసికల సురేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పంపిణీ చేస్తున్న ట్రై స్కూటిలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా క్యాంప్ కార్యాలయం(మధిర)వద్ద పంపిణీ చేయడం జరిగింది.పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులు కర్లకుంట సునీతకు గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ట్రై స్కూటిలను అందజేయటం జరిగింది, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూచదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు ఐప్యాడ్లు,కంప్యూటర్లు, ట్యాబ్‌లు అందిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా ఈప్రభుత్వం అన్ని విధాలా చూసుకుంటుందని హామీ ఇచ్చారు.వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా అందుతాయన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,దివ్యాంగుల గురించి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమాజంలోని ఇతరుల కంటే దివ్యాంగులకు మరింత ఆసరా,అవకాశాలు అందించాలని,అంగవైకల్యం అనే భావనతో బాధపడకుండా వారికి ప్రోత్సాహం ఇచ్చి ముందుకు తెసుకెళ్లాలని ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు స్పష్టం చేశారు.

# సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన

## కొప్పుల చంద్రశేఖర్, వడ్డెబోయిన



ఖమ్మం , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా చికిత్స అనంతరం నిరుపేదలైన




పేదవాళ్లకు హాస్పటల్లో ఖర్చులు భరించలేని పరిస్థితిలలో చికిత్స చేయించుకొని అప్పుల పాలై ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు గొప్ప వరం అని వడ్డెబోయిన అన్నారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ రఘురామ రెడ్డి సిఫారసు తో మంజూరైన చెక్కును క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ కొప్పుల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు రామగోని వెంకట రమణ, డివిజన్ ప్రముఖుల సమక్షంలో లబ్ధిదారుడైన గుమ్మడేల్లి నాగేశ్వరరావు కి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కపుడి నాగభూషణం, బిసి సెల్ నాయకులు బండారు శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, అనిశెట్టి గిరి, మైనార్టీ నాయకులు ఎండి జానీ, కంబాల ప్రసాద్, నోముల శ్రీను, కందికొండ శ్రీను, పట్టెం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న భీంగల్ పట్టణం

## నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ




(నేటి శుభోదయం)జనవరి 27.: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఏడు కార్పొరేషన్లు,116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. రేపటి నుండి ఈనెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించినన్నారు. ఉపసంహరణ ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి 11పోలింగ్, 13న తేదీన కౌంటింగ్, ఫలితాలు వెల్లడి కానున్నాయి. భీంగల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగడంతో భీంగల్ లో మున్సిపల్ పోరుకు రంగం సిద్ధమైంది. మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ మహిళా రిజర్వు కావడంతో పాటు 12 వార్డు రిజర్వేషన్లు ఖరారుయ్యాయి. ఈ మున్సిపాలిటీలో 14,405 మంది ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 7429 మంది, పురుష ఓటర్లు 6616 మంది ఉన్నారు. ఓటర్ల కోసం 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ విజయం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ నువ్వా నేనా అన్నట్టుగా తలపడుతున్నాయి.

# శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేసిన

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రామారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రామారావు మంగళవారం పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో గల చిన్న వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద ఉన్న శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను సవివరంగా





పరిశీలించారు. పరిశీలనలో భాగంగా ఆసుపత్రి నమోదు పత్రాలు, రోగుల నమోదు పట్టికలు, చికిత్స వివరాల ఫైళ్లు, అనుమతి పత్రాలు, మందుల నిల్వ, గడువు వివరాలు, ప్రయోగశాల రికార్డులు, జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ పత్రాలు, సిబ్బంది వివరాలు, అగ్ని భద్రత, సంక్రమణ నివారణ చర్యలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి చట్టాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సరిగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రామారావు ఆదేశించారు.

# అరణ్య సంరక్షణతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి "తెలంగాణ వన్ జీవన్‌ధారా - ఖమ్మం" పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రైజింగ్ -- విజన్ 2047కు అనుగుణంగా, అరణ్యాలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, అక్రమ ఆక్రమణలను నియంత్రించడం, అలాగే మానవ--వన్యప్రాణి సంఘర్షణలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఖమ్మం



జిల్లా అటవీ శాఖ ముందడుగు వేసిందని, అరణ్య సంరక్షణను గ్రామీణ ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ, అరణ్యాలపై ఆధారపడే సముదాయాలకు స్థిరమైన గ్రీన్ జీవనోపాధులు కల్పించే దిశగా జిల్లా అరణ్య అధికారి, ఖమ్మం ప్రతిపాదించిన వినూత్న కార్యక్రమమే "తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం" అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం (టివిజే --ఖమ్మం )" పైలట్ ప్రాజెక్టును పార్లమెంట్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ "అడవులను రక్షించుకుంటూనే సముదాయ ఆధారిత గ్రీన్ జీవనోపాధులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. "తెలంగాణ రైజింగ్ -- విజన్ 2047" లక్ష్యాలకు అనుగుణంగా వన సంరక్షణ సమితులను (విఎస్ఎస్) స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్దే ఈ వినూత్న ప్రయత్నాన్ని ఎంపీ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అరణ్య సంరక్షణ ఫలితాలు, సముదాయ ఆదాయం రెండింటినీ ఒకే పాలనా వ్యవస్థలో అనుసంధానిస్తూ స్థిరమైన జీవనోపాధులను అమలు చేయడమే ఇట్టి ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు. అరణ్యాలను నాశనం చేయకుండా, అరణ్యాల నుంచే ఆదాయం అనే సిద్ధాంతమే ఈ కార్యక్రమానికి పునాది అని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన సంరక్షణ



సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, పర్యావరణ భద్రతతో పాటు గ్రామీణ సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అన్నారు. నైపుణ్యాభివృద్ధి, యూనిట్ల స్థాపన, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాల ద్వారా వన సంరక్షణ సమితులను పనితీరు ఆధారిత సముదాయ సంస్థలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నెలవారీ కెపిఐలు, పారదర్శక లెక్కలు, ఆడిట్ క్రమశిక్షణతో ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న యూనిట్ల బలోపేతం వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ఆటోలు, టెంట్ యూనిట్లు, లీఫ్ ప్లేట్ యూనిట్లు వంటి ఆస్తులను వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ లింకేజీల ద్వారా స్థిర ఆదాయ వనరులుగా అభివృద్ధి చేయనున్నట్లు అటవీ అధికారి అన్నారు. కేంద్ర పథకాలు జిఐఎం, కాంపా, నేషనల్ బాంబు మిషన్, పీఎంఇజిపి, ఎంఎస్ఎంఇ, పీఎం కెఇవై, పీఎం సూర్య ఘర్ తదితర పథకాలు సద్వినియోగం చేసుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ, సెర్ప్, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ ల సహకారం తీసుకోనున్నట్లు అటవీ అధికారి అన్నారు. భాగస్వామ్యాలు: జెఐసిఏ, సిఎస్ఆర్ సంస్థలు, ఎన్జీవోస్ ల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. "తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం" ద్వారా వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, అరణ్య సంరక్షణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని, ఈ కార్యక్రమం 2047 నాటికి జిల్లా అంతటా విస్తరించి, ఖమ్మం జిల్లాను పర్యావరణ--ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతుందని జిల్లా అటవీ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎఫ్డీవో మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో గుడివాడ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నా

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## మున్సిపల్ పార్కులో రూ.1.17 కోట్లతో చెయ్యనున్న...అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## పెద్దలు, చిన్నారులు ఆహ్లాదంగా గడిపేలా పార్కులో ప్రత్యేక ఏర్పాట్లు: ఎమ్మెల్యే రాము

## గతంలో మాదిరి గుడివాడలో భయానక పరిస్థితులు నేడు లేవు

## ప్రజల్లో చైతన్యం వచ్చింది... అభివృద్ధి కావాలని వారు దృఢంగా కోరుకుంటున్నారు



గుడివాడ జనవరి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ గుడివాడ మీద ప్రేమతో వచ్చిన నేను ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రత్యేక దృష్టితో



గుడివాడ అభివృద్ధికి సహకరిస్తున్న పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.గుడివాడ పట్టణంలోని 1 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్కులో రూ1.17 కోట్ల సీఆర్డీఏ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దలు, చిన్నారులు ఉల్లాసంగా గడిపేలా పార్కులో చేయనున్న ఏర్పాట్ల వివరాలను మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గుడివాడలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు.రెండు దశాబ్దాలుగా నియోజకవర్గ వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం రూ.237.65 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. ఇప్పటికే అత్యధిక శాతం నిధులతో గ్రామాల్లో, గుడివాడ పట్టణంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు.గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. వారి సహకారంతో కొత్త సంవత్సరంలో గుడివాడలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని వెల్లడించారు.పార్టీలకతీతంగా గుడివాడలో ప్రజలు ఇస్తున్న మద్దతుతో నాలో మరింత ఆత్మ సైర్యం పెరిగిందని, పెట్టుబడులు పెట్టండి అని అడిగే ధైర్యం కూడా వచ్చిందని ఆయన చెప్పారు. గుడివాడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సూచనలు పాటిస్తానని, కొన్ని సమస్యలు పరిష్కరించడంలో సాంకేతిక కారణాలతో ఆలస్యమైన, వాటిని కచ్చితంగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూర్రగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, మరీదు రోహిన్, యక్కలి మణిదీప్ , దేవాది నాగేశ్వరరావు,రఫీ, సీతారామ్,గొర్ల శ్రీలక్ష్మి,తులసి రాణి,మల్లికా బేగం,మరీదు కరుణ, సునీత,మున్సిపల్ కమిషనర్ .ఎం. ఇ.మనోహర్, ప్రసాద్, కూటమి నాయకులు , పెద్ద సంఖ్యలో కుటమీ శ్రేణులు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

## మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్ లు స్వీకరణ




వైరా, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 11వ తారీఖున జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు సర్వం రంగ సిద్ధం చేశారు. మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల నామినేషన్లను మూడు ప్రభుత్వ కార్యాలయాలు స్వీకరించనున్నారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి ఏడుగురు ఎన్నికలు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. మొత్తం 20 వార్డులను ఏడు విభాగాలుగా విభజించి అధికారులను కేటాయించారు. ఒకటి రెండు మూడు వార్డులకు రిటర్నింగ్ అధికారిగా కె రమేష్ రాజు, 4 5 6 వార్డులకు రిటర్న్ అధికారిగా ముళ్ళపూడి రాంబాబు, 7 8 9 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా సిహెచ్ నాగేశ్వరరావు, 10 11 12 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి అనిల్ కుమార్, 13 14 15 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టీ పూర్ణచంద్రరావు, 16 17 18 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా, 19 20 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బి శ్రీమన్నారాయణలను నియమించారు. వైరా మున్సిపాలిటీలోని ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ఆరు 13 14 15 వార్డులకు సంబంధించిన నామినేషన్లు వైరాలోని మండల పశువైద్యశాల సమీపంలో ఉన్న నియోజకవర్గస్థాయి రైతు శిక్షణ కేంద్రంలో స్వీకరిస్తారు. 7 8 9 10 11 12 వార్డులకు సంబంధించిన నామినేషన్లను వైరా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో అధికారులు స్వీకరించనున్నారు. 16 17 18 19 20 వార్డులకు సంబంధించిన నామినేషన్లను ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో స్వీకరించనున్నారు. అదే విధంగా ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ రిసెప్షన్ సెంటర్ ను పోలింగ్ బాక్సు భద్రపరిచే స్ట్రాంగ్ రూమును కౌంటింగ్ ను వైరా లోని నియోజకవర్గస్థాయి రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించనున్నారు.

# భీంగల్ మున్సిపాలిటీలో ఈనెల 28,29 తేదీల్లో సీఎం కప్ పోటీలు

నిజాంబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటి శుభోదయ)జనవరి 27.: సీఎం కప్ 2025 భీంగల్ మండలస్థాయి పోటీలు ఈనెల28, 29 తేదీల్లో ప్రారంభం కానున్నాయి. గ్రామపంచాయతీ స్థాయిలో ఈ పోటీలు ముగిశాయి. ఈ గ్రామస్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనాలని భీమ్గల్ మండల ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. బాబాపూర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి పోటీలు జరగనున్నాయి. మండల విద్యాధికారి, పిఈడి, హెచ్ఎం, టీచర్స్ క్రీడలు నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీడీవో తెలిపారు.

# ప్రైమరీ పాఠశాలకు అవసరమైన మైక్ సెట్ అందించిన పరిమి సత్తి పండు



జంగారెడ్డిగూడెం జనవరి 27 **(నేటి శుభోదయ):** స్థానిక 6వ వార్డులో ఉన్న ప్రైమరీ స్కూల్లో ఆ పాఠశాలకు అవసరమైన సుమారు పదివేల రూపాయలు విలువగల మైక్ సెట్ ను అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాతృత్వ హృదయులు పరిమి సత్తి పండు పాఠశాలలో మైక్ సెట్ అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు పట్టణ పెద్దలు గుమ్మడి ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా సత్తిపండు తో మాట్లాడి తక్షణం మైక్ సెట్ ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులందరూ గుమ్మడి ప్రసాద్ కి అలాగే మైక్ సెట్ ను బహుకరించిన పరిమి సత్తిపండు కి పాఠశాల చైర్పర్సన్ బుద్ధ దేవకి మరియు ఉపాధ్యాయులందరూ వారికి అభినందనలు తెలియజేశారు ఈ యొక్క మైక్ సెట్ వితరణ కార్యక్రమంలో 6 7 8 వార్డుల నాయకులు షేక్ యాకూబ్ తోట కృపావరం మన్యం దుర్గారావు శీలం గోపి ప్రసాద్ సయ్యద్ అన్వర్ తమ్మినీడు రామకృష్ణ మోటేపల్లి సురేష్ కొత్తూరి బోసు దిరిసిపాము ప్రసాద్ దుద్దే దుర్గారావు ముప్పిడి విష్ణు దోసూరి సుబ్బు శీలం సతీష్ ఈనూస్ మరియు మద్దిపాటి ఉదయ్ మొదలగువారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సమేత వీరేశ్వర స్వామి కరపత్రిక ఆవిష్కరణ



జంగారెడ్డిగూడెం జనవరి 27 **(నేటి శుభోదయ):** జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి మహా శివరాత్రి త్వరలో జరగనున్న మహోత్సవాల ఆహ్వానంలో భాగంగా తాడువాయి గ్రామంలో ఆదివారం నుంచి గురువారం వరకు జరగబోతున్న శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవముల ఆహ్వాన పత్రికను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆలయ కమిటీ సమక్షంలో ఆవిష్కరించారు

## అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న జనసేన లోక్ సభాపక్షనేత బాలశౌరి



మచిలీపట్నం, ఢిల్లీ, జనవరి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి చట్టబద్ధత కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరాం. యువత డ్రగ్స్ వినియోగం పై తల్లిదండ్రుల్లో ఆందోళన ఉందని, డ్రగ్స్ ,సోషల్ మీడియా నియంత్రణ పై ఖటిన చట్టాలు రావాలన్నారు.దీనిపై పార్లమెంట్ లో చర్చ జరగాలన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని,విచక్షణ లేకుండా, విచ్చలవిడిగా సోషల్ మీడియాను వాడటం తీవ్ర పరిణామాలకు దారితీస్తోందన్నారు.సోషల్ మీడియా వినియోగం పై పార్లమెంట్ లో చర్చించి, చట్టం చేయాలని కోరారు.జల జీవన్ మిషన్ పథకం కింద ఈ బడ్జెట్ లో అన్ని జిల్లాలకు సమృద్ధిగా నిధులను కేటాయించాలని, తద్వారా, ఏపిలో ప్రతి గ్రామానికి తాగునీరు అందించాలన్నదే మా నాయకుడు పవన్ కల్యాణ్ సంకల్పం చేసారన్నారు. ఆక్వా కల్చర్ పై అమెరికా పన్ను ప్రభావం తీవ్రంగా ఉందని, ఈ అంశం పై పార్లమెంటులో విస్తృతంగా చర్చించి, ఆక్వా రైతుల సమస్య పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. పవన్ కల్యాణ్ రెండు రోజల ఢిల్లీ పర్యటనలో ఏపిలోని గ్రామీణ ప్రాంతాలకు రహదారుల నిర్మాణం,సంబంధిత మంత్రిత్వ శాఖలకు నిధుల కేటాయింపు,అమరావతి రాజధానికి చట్టబద్ధత అంశాలపై కేంద్ర పెద్దలతో చర్చిస్తారని బాలసౌరి పేర్కొన్నారు.

## వైరా కాంగ్రెస్ లో అనూహ్య పరిణామం

### చైర్మన్ రేసులో మాజీ జడ్పిటిసి బొర్ర ఉమాదేవి



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామం నెలకొంది. ఇటీవల వరకు స్తబ్దతగా ఉన్న బొర్రా కుటుంబం మున్సిపాలిటీ ఎన్నికల బరిలో దిగేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సతీమణి మాజీ జడ్పిటిసి బొర్రా ఉమాదేవి కాంగ్రెస్ నుంచి చైర్మన్ రేస్ లో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయదలుచుకున్న అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. వైరా మున్సిపాలిటీలోని మూడో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున తాను పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బొర్రా ఉమాదేవి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమె ఎన్నికలకు బరిలోకి దిగేందుకు సిద్ధమైనట్టు ప్రచారం జరుగుతుంది. గత ఐదు దశాబ్దాలుగా వైరా రాజకీయాల్లో బొర్రా కుటుంబం కీలక పాత్ర పోషిస్తుంది. 1987 నుంచి 1992 వరకు బొర్రా భద్రయ్య వైరా ఎంపీపీగా పనిచేశారు. భద్రయ్య కోడలు బొర్రా పద్మావతి 1995 నుంచి 2000 వరకు వైరా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. అదే విధంగా భద్రయ్య కుమారుడు బొర్రా వెంకటేశ్వర్లు 2006 నుంచి 2011 వరకు వైరా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు. బొర్రా రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి 2014 నుంచి 2019 వరకు వైరా జెడ్పిటిసి గా బాధ్యతలు నిర్వహించారు. 2020 సంవత్సరంలో వైరా సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బొర్రా రాజశేఖర్ 2023 వరకు మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ గా పనిచేశారు. 2020 నుంచి 25 వరకు డీసీసీబీ డైరెక్టర్ గా కూడా ఆయన కొనసాగారు. వైరా నియోజకవర్గంలో 2019 23 ఎన్నికల్లో గెలుపుకు ఆయన విశేషంగా కృషి చేశారు. ఓసి జనరల్ మహిళ గా రిజర్వ్ అయిన వైరా మున్సిపాలిటీ రేసులో బొర్రా ఉమాదేవి రావడం తీవ్ర చర్చనీయాంశమైంది.

## బాపట్ల టౌన్ ఎస్ఐ సుమన్ వాహన తనిఖీ నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జనవరి 27: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు గారి సూచనలు మేరకు బాపట్ల టౌన్ సిఐ రాంబాబు గారి ఆధ్వర్యంలో టౌన్ ఎక్సైజ్ సుమన్ వాహన తనిఖీ నిర్వహించారు. బాపట్ల ప్రధాన రహదారి గడియార స్తంభం వద్ద వాహన తనిఖీ నిర్వహించారు ఎస్ఐ సుమన్ వాహన పత్రాలు తనిఖీ చేశారు. టౌన్ ఎస్ఐ సుమన్ వాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చెప్పారు మరియు సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ ఇటువంటి వాటిని చేయకూడదని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 27:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామానికి చెందిన సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... మంగళవారం ఉదయం హర్షగూడ నుండి గంగారం వెళ్లే రోడ్డు మొత్తం చెట్లతో నిండిపోవడంతో జెసిబి ని తెప్పించి దగ్గరుండి పిచ్చి మొక్కలను మొత్తం తీయించడం జరిగింది . అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధం పై డ్రైనేజీలు వీధిలైట్లు నీటి సమస్య ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని దేవేందర్ నాయక్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రతి ఒక్కరిని కోరారు మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్ మోహన్ ధర్మ జ్యోతి గోపి ఎం శీను తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# యస్.బి.ఐ.టి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏ.ఐ. డిజిటల్ విద్యను అందించే సదుద్దేశంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ కు తమ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పాల్గొనటం పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళ వారం తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంతో పాటు కళాశాల విద్యార్థులకు స్కేల్ అప్ ఇంటర్న్షిప్ ఇరువురికి ఉపయోగకారిగా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దినట్లు తెలిపారు.జె.యన్.టి.యు హైదరాబాద్ రిజిస్ట్రార్ సూచన మేరకు తమ కళాశాలకు ఖమ్మం జిల్లాలోని కె.జి.బి.వి. ఖమ్మం రూరల్, జడ్.పి. హెచ్. యస్. సింగరాయపాలెం, టి.యస్.ఆర్.ఈ.ఐ.యస్, ఎన్నూర్, టి.జి.యమ్.యస్. కారేపల్లి 4 పాఠశాలలను అప్పగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు 8 మంది విద్యార్థుల చొప్పున కేటాయించామని మరో ఇద్దరిని అదనంగా కలిపి మొత్తంగా 34 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టుకు పంపించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ఆయా పాఠశాలలో ఏ.ఐ. మరియు డిజిటల్ లెర్నింగ్ విధానాలపై విద్యార్థులకు నెల రోజుల పాటు శిక్షణలు అందించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. "అన్న - అక్క" గా తమ కళాశాల విద్యార్థులు మెంటర్స్ గా వ్యవహరిస్తూ విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్, ఈలెర్నింగ్, డిజిటల్ విద్య పై శిక్షణను అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తమ విద్యార్థుల పనితీరు పై ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు రిపోర్టును అందిస్తారని తెలిపారు. వారానికి 4 సెషన్స్ చొప్పున 4 వారాలకు 16 గంటల కోర్సును అందించారని తెలిపారు. చివరిగా ఈ ప్రాజెక్టుకు సంబందించిన రిపోర్టును అందిస్తారని తెలిపారు. తమ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచడంతో కలెక్టర్ ప్రత్యేకంగా అభినందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ చార్జిలు నూనె సరిత, యస్.డి. పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఓసి జాక్ ఈ డబ్ల్యు సి శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియామకం..

### నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ..

### ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా విజయవంతం చేయాలని పిలుపు ..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులయ్యారు. మదినగూడ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి లు వినోద్ రావుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓయూ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల జరిగిన వరంగల్ సింహగర్జనను భారీ విజయవంతం చేసిన ఓసిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావుని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నిర్ణయించడం కావాలి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ.. 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశానని అన్నారు. హైదరాబాద్ కి వచ్చాక తన మిత్రుడు ప్రస్తుత కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు దగ్గర అయ్యానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వై ఎస్ ఆర్ పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత గ్రేటర్ సేవాదళ్ చైర్మన్ గా సేవలందించాలని తెలిపారు. అదేవిధంగా మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ గా ఆలయ పునర్నిర్మాణం లో కీలక భూమిక పోషించానని అన్నారు. ఈ క్రమంలోనే నా పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యూఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం నన్ను రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షుడిగా తీసుకొని శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసి కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఓసీలలో 10% మాత్రమే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్నారని మిగిలిన 90 శాతం మంది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడిన ఓసి వర్గాల్లోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి హక్కుల కోసం పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓ సి జె ఎస్ సి మహా ధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్ సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సైకో జగనరెడ్డి పాలన అంత్తం చేసి తెలుగుజాతి ఖ్యాతిని నిలిపిన నారా లోకేష్

### యువగళం పాదయాత్ర పూర్తయ్యి నేటికీ మూడేళ్లు గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్

ఉయ్యూరు, జనవరి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జగన్ రెడ్డి సైకో పాలనను అంతం చేసి, రాష్ట్ర యువత భవిష్యత్తుని అంతర్జాతీయ స్థాయిలో నిలిపి, తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన నారా లోకేష్ యువ గళం పాదయాత్రకి నేటితో మూడు ఏళ్ళు పూర్తయిందని రాష్ట్ర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ అన్నారు. మంగళవారం యనమల కుదురు గ్రామంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందచేశారు.,యువ గళం క్యాలెండర్ లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గత జగన్ రెడ్డి సైకో పాలన లో ఆంధ్ర రాష్ట్ర సంపద దోపిడీకి గురైన సందర్భంలో, యువనాయకుడు,



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు యువ గళం పాదయాత్రను 2023 జనవరి 27న కుప్పం నుండి శ్రీకాకుళం వరకు చేపట్టిన రోజు అని,యువ గళం పేరుతో చేపట్టిన పాదయాత్ర ఎన్నో వ్యయ ప్రయాసాలు ఎదుర్కొంటూ, జగన్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించిన వెనకడుగు వేయకుండా పాదయాత్రను విజయవంతం చేసి, అడుగడుగునా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తూ, ముఖ్యంగా యువతకు నేనున్నానన్న ధైర్యం చెప్పి సాగిన పాదయాత్ర 2024లో ప్రభుత్వ ఏర్పాటుకు దోహద పడిందని, ఈ పాదయాత్ర ద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ననలు లోకేష్ పొందారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, యువత లోకేష్ నాయకత్వం పట్ల నమ్మకంతో, భవిష్యత్తు నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. యువ గళం పాదయాత్ర ద్వారా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 94% స్ట్రైక్ రేట్ తో 164 సీట్లు కూటమికి రావటం, 151 సీట్లు ఉన్న వైసిపి పార్టీకి 11 సీట్లకే పరిమితం కావడం, కేవలం లోకేష్ నాయకత్వంలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ గారికి శొంఠి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంఘేపూ రంగారావు సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి మాజీ గ్రామపంచాయతీక్షలు మొఖపాటి శ్రీనివాస్ మచికలపూడి బబ్లి మధు రమేష్ బలకం కొండ బుక్య రాజా రామాను యువరాజు కళ్యాణపు శ్రీనివాసరావు వెలగపూడి రామలింగయ్య కొత్తపల్లి పాపారావు కోసూరి రమేష్ పత్తిపాటి వెంకటేష్ బెజవాడ శివయ్య వీరంకి నంది చిరావూరి శేషు బొంగా బాల స్వామి ఎడ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న మొయినాబాద్ పట్టణం

**మొయినాబాద్, జనవరి 27:నేటి శుభోదయ: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మొయినాబాద్ పట్టణంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. రేపటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుండగా, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డులు ఉండగా, వార్డు రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వేషన్ కూడా రాజకీయ పార్టీల వ్యూహాలకు కీలకంగా మారింది. ఎన్నికల నగారా మోగడంతో పట్టణంలో మున్సిపల్ పోరుకు రంగం సిద్ధమైంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నెలకొంది. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారం, హామీలతో మొయినాబాద్ రాజకీయంగా హోరెత్తుతోంది.**

## ఉపాధి హామీ పనుల్లో నాణ్యతే లక్ష్యం

### - ఎంపిడిఓ రవిచంద్ర రెడ్డి



కేశంపేట,నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో మంగళవారం (ఉపాధి హామీ) పనులపై అధికారులు విస్తృతంగా పరిశీలన చేపట్టారు. గ్రామ సర్పంచ్ బీసా కవిత కరుణాకర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి గ్రామంలో కొనసాగుతున్న నర్సిరి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, కూలీలకు ఉపాధి హామీ పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సూచించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు పొగుల నర్సింలు, పోగుల నరేష్, లచ్చి రామ్ నాయక్, కావలి వసంత, చాపల కృష్ణమ్మ, కందెన సంతోష, లాలమెని మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు కల్వకోల్ నిరంజన్, కుమ్మరి శేఖర్, బుచ్చిరెడ్డి జంగయ్య, అంజమ్మ, అరుణమ్మ, మాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహణ

### విజేత జట్లకు బహుమతి పంపిణీ చేసిన సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం 27 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి, గెలుపొందిన జట్లకు వాలీబాల్ లో గెలుపొందిన మాణిక్ రెడ్డి, బాబు, రాజు, నందు, మధు, నవీన్ లకు సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి యాదవ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష సత్యనారాయణ, వార్డు సభ్యులు జనార్ధన్, కరుణాకర్ రెడ్డి, వనం కవిత, అశోక్, చంద్రకళ, నాగరాజు, అఫ్జల్, గ్రామ పెద్దలు, యువతతో పాటు చిన్నాపెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు టీజీవోస్ డైరీ అందజేసిన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, కార్యవర్గ సభ్యులు అందజేయడం జరిగింది. జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్ లో ని అభివృద్ధి కార్యక్రమాలను డైరీలో ప్రచురించినట్లు జిల్లా అధికారుల వివరాలను, ఉద్యోగులకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురించడం జరిగిందని వివరించారు. ఐ డి ఓ సి లోని జిల్లా జిల్లా అధికారులైన సన్యాసయ్య కి డి ఆర్ డి ఓ, రాంబాబు కి జిల్లా పంచాయతీరాజ్ అధికారి, చైతన్య జైని డిఇఓ, నవీన్ బాబు ఎస్సీ కార్పొరేషన్, గుడి కందుల జ్యోతి డిప్యూటీ డైరెక్టర్, కే చందన్ కుమార్ సివిల్ సప్లై అధికారి, ఎం వి మధుసూదన్ ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి, మహమ్మద్ ముజాహిద్ మైనారిటీ అధికారి, జి శేఖర్ రెడ్డి మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్, డి పుష్పలత వై వాణిశ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం యాకోబ్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్ అండ్ బి, ఎన్ విజయలక్ష్మి డిప్యూటీ డైరెక్టర్, డి శ్రీనివాసులు అసిస్టెంట్ డైరెక్టర్ , యు మహేష్ బాబు జిల్లా పంచాయతీరాజ్ అధికారి, గుర్రాల వెంకటరెడ్డి సూపర్డెంట్ ఇంజనీర్, డాక్టర్ విజేత వేల్పుల డిప్యూటీ డైరెక్టర్, డి పుల్లయ్య వ్యవసాయ అధికారి, మహమ్మద్ అబ్దుల్ అలీ జిల్లా మార్కెటింగ్ అధికారి, జి నాగేందర్ రెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్, వివిధ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులకు, గెజిటెడ్ అధికారులకు డైరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, హెచ్ఎంస్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో యఫ్ఎల్ఎస్ మాక్ టెస్టుపై అవగాహన కార్యక్రమం మరియు పూర్వ విద్యార్థుల కానుకలు అందజేత





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ (నేటి శుభోదయ)జనవరి 27.: భీంగల్ మండలం గొనుగొప్పుల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ ఆదికారి స్వామి విద్యార్థుల యఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్ ప్రాక్టీస్ బ్యాంక్ విషయాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశలకు గురుకుల పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. అలాగే పాఠశాలలో 2006-07 పదవ తరగతి విద్యార్థులు ఇటీవల పరిచయ వేదిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీంట్లో భాగంగా పాఠశాల అభివృద్ధికి 10000 రూపాయలు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాలకు అవసరమైన లెజిమ్ము హుడ్ డౌంబెల్స్ ను పూర్వ విద్యార్థి మహేందర్ బహుకరించారు. పాఠశాల ప్రధానపాధ్యాయులు ఏ. శ్రీనివాస్ రెడ్డి పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానవ రూపంలో దేవతలు సమ్మక్క.. సారక్క..



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఆ దేవతల దర్శనం సంతృప్తినిచ్చింది..

మేడారం సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

మేడారంలో ఎమ్మెల్యే తులాభారం..

భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన వీర్లపల్లి..

ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వహకులు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 27: మానవ రూపంలో పుట్టి అసమానమైన తమ వీరత్వంతో.. కన్నీరు పెట్టించే తమ కథతో.. వేగాన్ని నింపే త్యాగాలతో దేవతలుగా కొనియాబడిన సమ్మక్క- సారక్క లను దర్శించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మేడారం జాతరను పురస్కరించుకొని గ్రామదేవతలైన సమ్మక్క- సారక్కల ఆలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలను దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన అనంతరం అక్కడ సంప్రదాయబద్ధంగా బెల్లంతో చేసే తులాభారంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తమను నమ్మిన గ్రామ ప్రజలను కాపాడడానికి నారీమణులు అయినప్పటికీ అత్యంత సాహసంగా పోరాటం చేసి



ఆనాటి ప్రతాపరుద్రుడిని మెప్పించిన మహనీయులని అన్నారు. అందుకే అక్కడికి గ్రామ ప్రజలు వాళ్లను దేవతలుగా కొలిచి పూజిస్తారని వెల్లడించారు. క్రమంగా ఇక్కడ జాతర జరగడం, దేశవ్యాప్తంగా భక్తజనం ఎక్కడికి తరలి రావడంతో సమ్మక్క సారక్క చరిత్ర ప్రపంచాన్ని తాకిందని ఆయన అన్నారు. ప్రతి యుగంలోనూ మానవాళిని కాపాడేందుకు దేవుడు మనుషుల రూపంలో జన్మిస్తాడని పురాణ ఇతిహాసాల్లో చెబుతున్నారని, అలా బడుగు జీవులను కాపాడేందుకు పుట్టిన దేవతలే సమ్మక్క సారక్క కానీ ఆయన అన్నారు. ఉప సర్పంచ్ లింగారెడ్డిగూడెం అశోక్, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, నర్సప్పగూడ కృష్ణ, అల్లుడు నాని, తుపాకుల శేఖర్, కమ్మదనం నవీన్ , అంజి, దర్శన్, రాణా, మహేందర్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి అందరూ పాటుపడాలి..! -ఎమ్మెల్యే జూలకంటి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 27; నేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతానికి అందరూ పాటుపడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులతో నిర్వహించిన వర్క్ షాప్ నందు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించే ఆయన మాట్లాడుతూ.. టిడిపి విధానాలను, అధిష్టానం సూచించిన కార్యక్రమాలను, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రచారం ద్వారా జరిగిన మంచిని ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అన్న పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షిత కౌలు రైతుల భూములు ఫ్యూచర్ సిటికి తీసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాము

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ.

రంగారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)జనవరి 27: యాచారం మండల పరిధిలోని సింగారం రెవెన్యూ పరిధిలో తాటిపర్తి కుర్మి ద్ద నంది వనపర్తి రక్షిత కౌలు దారులు సాగుచేస్తున్న 1400ఎకరాల



భూములల్లో సాగుచేస్తున్న పంటలు భోరు భావులను ఫర్షిలించి అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య అధ్యక్షతన జరిగిన భూ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూ 4 తరాలనుండి సాగుచేస్తూన్నపేద ప్రజల భూములను ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతంగా గుంజుకోవాలనే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా వుండి భూములను రక్షించుకుంటామని జాన్ వేస్లీ అన్నారు.ఫ్యూచర్ సిటీ పేరుతో 30.000వేల ఎకరాలల్లో ఏర్పాటు చేసే క్రమంలో.100 సంవత్సరాల నుండి 1400 ఎకరాల భూమి 800 కుటుంబాలు టెనెంట్ సర్టిపికట్ 37ఏ వుండి ఈ భూమినే నమ్ముకొని జీవిస్తున్న వారి భూములను సేకరించడం అంటే పేదవారి నోట్లో మట్టి కొట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు బలవంతంగా భూములు గుంజుకుంటే ముక్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాము అని ఏచ్చరించారు. పాలకులు అధికారంలో వున్నాప్పుడు ఒక మాట అధికారం లేకపోతె మరో మాట అన్న చందంగా వుంది వాళ్ళ వ్యవహారం సిపిఎం పార్టీ రైతులు ఏ పార్టీల వున్నా వారిని రైతులుగా చూస్తాము తప్ప పార్టీలుగా చూడము వారి సమస్య లకోసం నిరంతరం పనిచేసేది సిపిఎం పార్టీ అని గుర్తు చేశారు 3గ్రామాల సర్పంచులు రైతులకు అండగా వుండి తీర్మాణాలు చేస్తాము అని చెప్పడం సింగారం తాటిపర్తి కుర్మిద్ద సర్పంచులను అభినందించాడు . జిల్లా కార్యదర్శి పి యాదయ్య మాట్లాడుతూ పరిశ్రమలు పేరుతో తర తరాలుగా సాగుచేస్తున్న భూములను బలవంతంగా గుంజుకోవడం కోసం అ నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మ పేరుతో రైతులను మోసం చేసింది. ప్రతి పక్షంలో వున్నా కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటామని చెప్పి పోరాటాలు చేసి అధికారంలోకి రాగానే మాట మార్చి ఫ్యూచర్ సిటీ పేరుతో భూములు సేకరిస్తు అదేబాటలో నడుస్తున్నారు రైతులదగ్గర భూములు లక్షల రూపాయలకు తీసుకొని కార్పొరేట్ శక్తులకు వందల కోట్లకు అప్పచెప్పుతున్నారు ఇది ఒక పెద్ద వ్యాపారం అభివృద్ధి అంటే ఇదేనా పాలకుల విధానాలు దుర్మార్గంగా వున్నవి భూముల జోలికి వస్తే ఖబర్దదార్ అని భ విషత్తులో రైతులకు అండగా వుండి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఏచ్చరించారు.సర్పంచులు సింగారం సర్పంచ్ క్రిష తాటి పర్తి సర్పంచి రమేష్. కుర్మిద్ద సర్పంచి శ్రీవిద్యా శ్రీరాములు మాట్లాడుతూ మేము రైతుల పక్షాన ఉంటాము వారికీ మద్దతుగా గ్రామపంచాయతీ తీర్మాణాలు చేసి ప్రభుత్వ నికి పంపుతాము అదేకకుండా రైతుల చేసే ప్రతి పోరాటంలో పాల్గొని పని చేస్తామని హామీ ఇచ్చారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ జంగయ్య మాట్లాడుతూ భూములు పొతే ఈ



ప్రాంత ప్రజలు ఉపాధి కోల్పోతారు కాబట్టి రైతుల అందరు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ప్రభుత్వం మెడలు వంచాలని మీరు చేసే పోరాటాలకు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు పార్టీ మండల కార్య దర్శి అలంపల్లి నర్సింహా జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ 4గ్రామాల రైతులకు సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం రైతుసంఘం వారికీ అండగా వుండి నిరంతరం పనిచేస్తుంది రైతుల ఐక్యమత్యంగా వుండి మన భూములు మనకు పట్టాలు చేసేంత వరకు ప్రభుత్వం పైన పోరాటాలు చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది ఈనెల 30-01-2026 శుక్రవారం రోజున ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నాకు ఉంటుంది రైతుల అందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది ముగింపు ఎం సురేష్ చేశాడు ఈ కార్యక్రమం లో భూ పట్టాల సాధన కమిటీ నాయకులు జె రాములు ఉప సర్పంచ్ రవీందర్.సిపిఎం నాయకులు జంగయ్య చందు ఎం జంగయ్య బి క్రిష్ణ జంగయ్య బుగ్గరాములు మల్లేష్ గణేష్ డి నర్సింహా మల్లేష్ పి రమేష్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళా మృతి..

### బూర్గుల రైల్వే స్టేషన్ చింతగూడ గ్రామ సమీపంలో ఘటన..

### మృతురాలి వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సంప్రదించండి..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 27 : రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళా మృతి చెందిన ఘటన బూర్గుల రైల్వే స్టేషన్ చింతగూడ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న షాద్ నగర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బూర్గుల రైల్వే స్టేషన్ చింతగూడ గ్రామ సమీపంలో సికింద్రాబాద్ న్నుండి కర్నూల్ కి వెళ్తున్న తుంగభద్ర ఎక్స్ప్రెస్ రైలు కింద పడి మృతి చెందిందని వయస్సు (25) మృతురాలు రెడ్ కలర్ చున్నీ,రెడ్ కలర్ ప్యాంట్ , లైట్ బ్రౌన్ కలర్ టాప్ ధరించి ఉందని, ఆమె మెడలో ఆంజనేయస్వామి లాకెట్ ఉందని



తెలిపారు. లోకో పైలెట్ గోవిందా రావు పిర్యాదు మేరకు షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి. మల్లీశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మృతురా వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సంప్రదించండి. సెల్ : 9848090426...

## చిన్ననాటి చదువే భవిష్యత్తు బాట

### - సర్పంచ్ సులోచనా శ్రీనివాస్



కేశంపేట, నేటి శుభోదయ: లేమామిడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా ఆదర్శ కార్యక్రమం నిర్వహించారు. కేశంపేట మండల పరిధిలోని లేమామిడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేస్తూ సర్పంచ్ సులోచనా శ్రీనివాస్ చిన్ననాటి చదువే భవిష్యత్తుకు బాట అని పేర్కొన్నారు. విద్య ద్వారానే విజ్ఞానం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే తల్లిదండ్రులు వాటిపై పూర్తి విశ్వాసం ఉంచాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్య విద్యార్థుల జీవితాలను మార్చగలదని చెప్పారు.ఈ కార్యక్రమానికి 5వ వార్డు సభ్యుడు దిద్దెల సురేందర్ ఆర్థిక సహాయం అందించి ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన సేవా భావాన్ని గ్రామ ప్రజలు ప్రశంసించారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ మధ్వనవమి వేడుకలు

షాద్ నగర్ విష్ణు సహస్రనామ పారాయణ ఆధ్వర్యంలో

గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం

శ్రీ ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, ఆకు పూజ, పల్లకి సేవ

ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో

బ్రాహ్మణులకు, భక్తులకు అన్న ప్రసాదా వితరణ




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధ జనవరి 27: షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం మధ్వనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మధ్వ నవమి ని పురస్కరించుకొని దేవాలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకం, ఆకు పూజ, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. షాద్నగర్ విష్ణు సహస్ర పారాయణ మండలి ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం స్వామి వారికి పల్లకి సేవ తో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రఘుపతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘా శుద్ధ నవమి రోజున మధ్వనవమి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. వాయు దేవుడే మద్వాచార్యులుగా అవతరించాడని, మధ్వాచార్యుల యొక్క గొప్పతనాన్ని విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ ఊరేగింపులో భక్తుల ఆటపాటలు భజనలతో దేవాలయం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. అదేవిధంగా నారాయణపేట కొల్లూరుకు చెందిన కర్ణాటక సంగీత భజన మండలి సభ్యుల గీతాలాపనలతో భక్తులు ద్వైత సిద్ధాంతకర్తను స్మరించుకున్నారు. అనంతరం బ్రాహ్మణులకు, భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంసాని నర్సింలు, వీర్లపల్లి కృష్ణయ్య, ప్రవీణ్ యాదవ్, యాదగిరి, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, గోరియా నాయక్, లింగమయ్య భజన మండలి సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి ట్రాఫిక్ సిగ్నల్స్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలి

### మచిలీపట్నం డివిజన్ రవాణాశాఖ అధికారి సిద్దిక్



మచిలీపట్నం, జనవరి 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రతి వ్యక్తి ట్రాఫిక్ సిగ్నల్స్ రూల్స్ ను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని మచిలీపట్నం డివిజన్ రవాణాశాఖ అధికారి సిద్ధిక్ కోరారు.మంగళవారం పెడన మండలం నందమూరు వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ వాడాలని, వాహనదారులు సీటుబెల్ట్ పెట్టుకుని ప్రమాద బారిన నుంచి బయటపడాలని కోరారు. వాహనాలను నడిపే సమయంలో అప్రమత్తం గా ఉంటే ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు రవాణాశాఖ అధికారిని సోనీశ్రీ మాట్లాడుతూ



అతివేగంగా వాహనాలను నడిపితే ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోతారని, తద్వారా కుటుంభసభ్యులు రోడ్డున పడతారని, దీనిని దృష్టిలో పెట్టుకుని వాహనాల వేగాన్ని తగ్గించి నిదానమే ప్రధానమనే నినాదాన్ని పాటించాలని కోరారు. సదస్సులో కళాశాల చైర్మన్ మెహరప్రసాద్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాజారమేష్, కరెస్పాండంట్ కుమారబాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబా, వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరునాళ్లకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి..!

### అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జూలకంటి



రెంటచింతల :ఆర్ సి ఇన్చార్జి జనవరి 27;నేటిశుభోదయ:మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్రశాల శ్రీ గంగాభ్రమ రాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి వారి తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని సత్రశాలలో అధికారులతో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ. 5 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధికి కేటాయించిన పనులను సమీక్షించారు. వేలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం తాగునీరు, మెడికల్, ట్రాఫిక్ ఇబ్బందులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచిన ఉత్తమ ఉద్యోగుల సత్కారం





కేశంపేట, నేటి శుభోదయ: విధినిరహణలో బాధ్యతగా, నిబద్ధతతో పని చేసి అధికార యంత్రాంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఎంపీడీవో రవిచంద్ర రెడ్డి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం హర్షణీయమని భారతీయ జనతాపార్టీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ని బీజేపీ తరపున శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకుని సహోద్యోగులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో విధినిరహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన నిఖిల్ ని కూడా బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. వ్యవసాయ శాఖలో రైతులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొంటూ, ఇలాగే నిరంతరం కృషి చేసి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శివాజీ, బీజేపీ సీనియర్ నాయకులు యుగంధర్, మహేష్, శివగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు

# మహిళలుఅన్ని రంగాల్లో ముందుండాలి

ప్రతి మహిళ విద్యను అభ్యసించాలి. -అవులూరి సత్యనారాయణ



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అందుకోసం కుటుంబ సభ్యులందరూ తమ పిల్లలను విద్యాధికులను చేయాలని, ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ పేర్కొన్నారు. పోలవరం జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామంలో చింతూరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దళిత మహిళా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆవులూరి సత్యనారాయణ ముఖ్య అధితిగా పాల్గొని పై విధంగా అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి అంటే ముందుగా విద్యను ప్రోత్సాహించాలని, ప్రతీ ఒక్క దళిత కుటుంబ సభ్యులు తమ పిల్లలను,తమ తమ కుటుంబ సభ్యులను విద్యను అభ్యశించేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళల పట్ల జరుగుచున్న అరాచకాలను అడ్డుకోవాలి అంటే మహిళ సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆయా సంఘాల ద్వారా మహిళల సమస్యలను పరిష్కరించుకోవచ్చునని సూచించారు.ఈ సందర్భంగా దళిత మహిళా సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.మహిళా సంఘం అధ్యక్షులుగా గొంది సుబ్బలక్ష్మి,సెక్రటరీగా మెల్లెం మరియమ్మ,కోశాధికారీగా బత్తుల నాగమణి,ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి,గౌరవ సలహాదారులుగా అలివేలు,సంఘ సభ్యులుగా దోమల కోమలి,గంట్ల నాగేశ్వరి మరియు నారా ఇంద్ర లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం నాయకులు మెల్లెం నాగేంద్ర,కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్,కోశాధికారి నక్కా రజనీ కుమార్,లాడే శ్రీనివాసరావు,కట్టా వెంకటరమణ,ఉపాధ్యక్షులు గుబ్బల ఆనంద్, కుంట నుండి జయరాజు,గంగరాజు చింతూరు,వీఆర్ పురం,కూనవరం మరియు ఎటపాక మండలాల నుండి దాదాపుగా వంద మంది సభ్యులు సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# కండె మల్లయ్య పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్



మంథని / రామగిరి, జనవరి -27, నేటిశుభోదయ : మంథని డివిజన్ రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం తండ్రి కండె మల్లయ్య మృతి చెందగా వారి పార్థివ దేహానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అయన వెంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మల వెంకటేష్ , మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజన్న , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్ , యువజన కాంగ్రెస్ నాయకులు బోగే ప్రకాశ్ , కాంగ్రెస్ నాయకులు ఎల్లే రామ్మూర్తి , సత్రం సమ్మయ్య , భవాని సదానందం , యూత్ కాంగ్రెస్ నాయకుడు రమేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం

## 28 వార్డులకు 53,403 మంది ఓటర్లు

## షాద్ నగర్ మున్సిపాలిటీలో 76 పోలింగ్ కేంద్రాలు

## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన డిసిపి సిహెచ్ శిరీష



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 27: షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని అధికారులు ఏర్పాట్లను సమీక్షించారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను షాద్ నగర్ జోన్ డిసిపి సిహెచ్ శిరీష, ఎసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయకుమార్ తదితరులు కార్యాలయం వద్ద భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న నామినేషన్ల పర్వం కోసం కార్యాలయంలో తగిన ఏర్పాట్లు సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తో డిసిపి శిరీష మాట్లాడారు.



కార్యాలయానికి సంబంధించిన అన్ని వివరాలను సేకరించారు. ఇదిలా ఉండగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ల పర్వం కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 28 వార్డుల్లో 53, 403 మంది ఓటర్లు ఉన్నారని, 76 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని పేర్కొన్నారు..

# అందరివాడు అంబేద్కర్

## స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ దర్శనీకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి అర్ అంబేద్కర్ అందరివాడని టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం టి ఎన్ జి ఓస్ కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్ అందజేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని టీఎన్జీవోస్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయన ఒక వర్గానికో, మతానికో పరిమితంకాదాని ప్రతీఒక్కరికీ స్ఫూర్తిదాయాకమన్నారు. అంబేద్కర్ చిత్రపటాలు అన్ని కార్యాలయంలో ఉండడం ఒక గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెనా శ్రీనివాస్, కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిజిఓస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ టిఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ భూసా చంద్రశేఖర్, మహిళా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, నెల్లూరి రవి, టీఎన్జీవోస్ నగర కోశాధికారి కొప్పుల దిలీప్, నాయకులు కందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్ళ పాలనలో షాద్ నగర్ అభివృద్ధికి బీఆర్ఎస్ నిధులు గుండు సున్నా..

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి, షాద్ నగర్ ను అభివృద్ధి చేస్తాం..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భువనగిరి జిల్లా ఇంచార్జి--నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి...

పట్టణాన్ని నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలన...

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-- అందే బాబయ్య..

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ పట్టణం లో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 27: రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధం కోసం ఈరోజు షాద్ నగర్ పట్టణం ఏబీ కాంప్లెక్స్ లో బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భువనగిరి ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, నర్సింహా గౌడ్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, ఎంకనోళ్ల వెంకటేష్, మఠం ఋషికేష్,మహిళా మోర్చా నాయకురాలు ప్రవీణ గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. షాద్నగర్ పట్టణ అభివృద్ధిలో గత పాలకుల వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మౌలిక వసతుల కొరత, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రోడ్ల దుస్థితి వంటి సమస్యలపై ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. అదేవిధంగా గత పదేళ్ళ పాలన లో షాద్ నగర్ అభివృద్ధి కి బీఆర్ఎస్ నిధులు గుండు సున్నా అని, షాద్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రజలకు మంజూరు చెయ్యలేదని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, శుభ్రమైన పాలన, పారదర్శకతతో కూడిన పరిపాలన అందించడం సాధ్యమవుతుందని అన్నారు. యువత, మహిళలు, పేదల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందని, మున్సిపల్ స్థాయిలో కూడా అదే విధంగా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యం బీజేపీ ముందుకు పోవాలని అన్నారు.

ఈ సందర్భంగా అందే బాబయ్య గారు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. ప్రజలపై పన్నుల భారం పెరిగినా, తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు సరైన రీతిలో ప్రజలకు అందడం లేదని పేర్కొన్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే కేంద్ర--రాష్ట్ర సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు బీజేపీనే సరైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ చారి,గజ్జల ప్రవీణ్,పసులోటి శ్రవణ్,కంచుకోట మణికంఠ, కాసజు శివ,శ్యామ్ సుందర్,వెంకటేష్,అందేల సందీప్,క్యామ మహేష్, రమేష్,అంజనేయులు, నక్కల మల్లేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# వలసలు ఆగాలంటే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలి..!

**ప్రాణాలతో వలసలు వెళ్లి తిరిగి శవలై వస్తున్నారు.!**

**ప్రభుత్వాలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాయి ఇది మానుకోవాలి.!**

**రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి నిర్మించలేకపోతున్నారు..!**

**ప్రజా సంఘాల పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిజా నిర్ధారణ..!**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 27: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని చౌదర్ గూడ మండల శివారు ప్రాంతాలలో గిరిజనులు తమ ప్రాంతాలను వదిలి మహారాష్ట్ర ముంబై హైదరాబాద్ నగరం లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని బ్రతుకు దేరువు కోసం వలసలు వెళ్లి ప్రమాదాలు చోటుచేసుకోని ప్రాణాలు కోల్పోతున్నారని ఇక్కడ స్థానిక రైతాంగానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి సాగు త్రాగునీరు అందిస్తే తప్ప వలసలు ఆగవని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ప్రజాసంఘాల నాయకులు టీజీ. శ్రీనివాస్ (తెలంగాణ విద్యావంతుల వేదిక)అర్జునప్ప( తెలంగాణ ప్రజా ఫ్రంట్) తిరుమలయ్య (పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కారదర్శి) రవీంద్రనాథ్ పాలమూరు అధ్యయన వేదిక నర్సింలు రామచందర్ తదితరులు చౌదర్ గూడ మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలైన పరిధిలోని వేపకుచ్చతండా చింతకుంట తండాల్లో పర్యటించి నిజానిర్ధారణ చేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో దయనీయ దుస్థితులు ఉన్నాయని సుమారు ఒక్కో తండాలో 80, 90,కుటుంబాలు ఉంటే అందులో నుండి 60,70, కుటుంబాలు మహారాష్ట్ర పూణే ముంబై వలసలు వెళ్లారని ఎంతో కొంత భూమి ఉన్న సాగు చేసుకోవడానికి సాగునీరు లేకనే వలసలు వెళ్తున్నారని ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాకపోవడంతో వలసలు వెళ్తున్నారని ఈ వలసలు నివారించాలంటే ఇక్కడ స్థానికంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని గత పాలకులు ఈ ప్రాంత రైతులను మోసం చేశారని ప్రస్తుత ప్రభుత్వం కూడా అలాగే మోసం చేస్తుందని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించలేకపోతున్నారని ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మొదటి ప్రియార్టీ ఇవ్వలేదని ఇక్కడ జరిగిన మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకోవద్దని ఇక్కడ



రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రజలను చంపుతున్నారని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం తీసుకుంటమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు...

# మంథని మున్సిపల్ గెలుపు ను కేసీఆర్ కు గిఫ్ట్‌గా ఇయ్యాలే

బలంగా ఉన్నా ప్రయత్నం చేయకుంటే ఫలితం రాదు

బాధ్యతాయుతంగా పని చేసి విజయం సాధించుకోవాలి

మున్సిపల్ ఎన్నికల భీఆర్ఎస్ సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి



**(నేటి శుభోదయ):** మన పోటీ చేసే వార్డులు, ప్రాంతాల్లో ఎంత అనుకూలత ఉన్నా ఓటరు ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించాలని తెలంగాణ రాష్ట్ర విద్య సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మంథని మున్సిపల్ ఎన్నికల భీఆర్ఎస్




పార్టీ సమన్వయకర్త రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని నాయకులకు, పార్టీశ్రేణులకుదిశానిర్దేశం చేశారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వం ఉందన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన నాటి నుంచి అనేక ఎన్నికలు చూశానని, ఎక్కడకు వెళ్లినా గ్రామీణ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కోసం బలంగా పని చేసి అధికారంలోకి రావాలనే కోరిక పార్టీ శ్రేణుల్లోకన్పించిందన్నారు. అధికారంలో లేకపోయినా రెండేళ్లకాలంలో అధికార పార్టీ ఎంత ఒత్తిడి తెచ్చినా గ్రామస్థాయిలో ఒక్కరు కూడా పార్టీని వీడకపోవడమే పార్టీకి ఉన్న బలమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందనే ప్రజల్లో ఏర్పడిన నమ్మకం నాయకులకు అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన తీరు, మళ్లీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాల వ్యత్యాసాన్ని ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఈనాడు ప్రజల మనసులో ఉన్నదాన్ని నిజం చేయాలంటే బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పార్టీశ్రేణులు క్రమశిక్షణతో సమిష్టిగా పనిచేసి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎంపీటీసీ జెడ్పీటీసీలను అదే తరహాలో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలే కీలకమని, ఇక్కడ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో అనేక ఒత్తిడికి గురయ్యే అవకాశాలు ఉంటాయని, ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తలొగ్గవద్దని, దేనికి భయపడవద్దన్నారు. ఇప్పటికే పదమూడు వార్డుస్థానాల్లో ఐదు, ఆరు మనకే వస్తుందని చెబుతున్నారని, కానీ మరింత బలంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి తప్పితే గతంలో, ప్రస్తుత రెండేళ్లలో మంథని అభివృద్ధికి నోచుకోలేదని బయట కొందరు తనతో చెప్పారని ఆయన గుర్తు చేశారు. ప్రలోభాలు, అసత్యప్రచారాలతో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే గెలిచే అవకాశం వచ్చిందన్నారన్నారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో రాష్ట్రం మొత్తానికి ఎంత అభివృద్ధి చేసిండో ఆ ధైర్యాన్ని నింపుకుని ముందుకు సాగాలన్నారు ముఖ్యంగా ప్రతి కార్యకర్త సమయపాలన పాటించాలని, సమయం వృధా చేస్తే ఫలితం దక్కదనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర నాయకత్వం కేసీఆర్ కేటీఆర్ హరీష్‌రావు సంఘటితంగా గెలుపుకోసం ఎదురుచూస్తొండ్లని, మంథని మున్సిపల్ గెలుపు పత్రాన్ని వారికి గిఫ్ట్ ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "డిజిటల్ స్కిల్ పర్ ఉమెన్"పై సర్టిఫికెట్ కోర్స్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో్రావీఖంఫ్తు ఆర్థిక సహకారంతో బ్లాక్ బక్స్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం "డిజిటల్ స్కిల్ పర్ ఉమెన్ " అనే అంశంపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ బక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన జె. హేమంత్ కుమార్ కంప్యూటర్ ఆధారిత సేవలు గురించి విపులంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో డిజిటల్ సేవల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు.్రావీఖంఫ్తు కోఆర్డినేటర్ జి.వెంకట్రావు మాట్లాడుతూ మహిళ సాధికారిత సాధించడానికి డిజిటల్ విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) విద్యను అవలంబించుట తప్పనిసరి అన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. కె. శకుంతల మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ నైపుణ్యాల ద్వారా భవిష్యత్తులో ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### బీజేపీ జిల్లేడు చౌదరిగూడెం మండల అధ్యక్షుడు ఎదిర రాజు



షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి, జనవరి 27: ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో భాగంగా ఉచితంగా అందించాల్సిన గ్యాస్ సిలిండర్ ఇవ్వడానికి ఇబ్బందులు సృష్టిస్తే సహించేది లేదని బిజెపి జిల్లేడు చౌదరిగూడెం మండల అధ్యక్షుడు ఎదిర రాజు అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలోని భవాని ఏజెన్సీ ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు వినియోగ దారులను ఇబ్బందులకు గురి చేసే ఆందోళన చేపడుతామని అన్నారు. ఇదివరకే ఉచిత గ్యాస్ కనెక్షన్ల వారికి వివిధ పరికరాల పేరిట 1500 రూపాయలు అంటగట్టేందుకు ప్రయత్నిస్తే వెంటనే ప్రశ్నించి డబ్బులు తీసుకోవద్దని సూచించినట్లు తెలిపారు. వందల అప్లికేషన్లు వచ్చిన సందర్భంలో నిర్వాహకులు వెంటవెంటనే ఆన్లైన్ చేసి అర్హులందరికీ సిలిండర్లు అందించాలని లేకుంటే వినియోగదారుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ అసోసియేషన్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బానోతు నాగులు, సంఘ నాయకులు ఖమ్మం జిల్లా ట్రెజరర్ నంచర్ల పృథ్వి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోవిందు కృష్ణయ్య, కేతినేని శ్రీను, సిహెచ్ వేణు, మోహన్, వెంకటేష్, సాంబశివరావు, వీర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ లోనే పోటా పోటీ

### ఆశావహుల ఆశలు చిగురించేనా



నేటి శుభోదయ వికారాబాద్ 27 జనవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పట్టణ రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అన్ని రాజకీయ పార్టీలూ వ్యూహాత్మకంగా కదులుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అంతర్గత పోటీ స్పష్టంగా కనిపిస్తోంది. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులోనూ టికెట్ ఆశిస్తున్న నేతలు చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తూ తమ బలాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం మాత్రం తొందరపాటు నిర్ణయాలకు దూరంగా ఉంటూ, పూర్తిగా ఆచితూచి అడుగులు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల ఫలితాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్, ప్రజల్లో ఉన్న ఆదరణ, స్థానిక సమస్యలపై పట్టు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధిష్టానం భావిస్తోంది. ముఖ్యంగా గెలుపు సాధించే సామర్థ్యం ఉన్న వారికే టికెట్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో "గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం" అనే నినాదాన్ని ముందుకు తెచ్చినట్టు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో పట్టణ కాంగ్రెస్ నాయకత్వం కూడా ఈ ఎంపిక ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తోంది. వార్డుల వారీగా పార్టీ స్థితిగతులు, కార్యకర్తల అభిప్రాయాలు, ప్రజల స్పందన వంటి అంశాలపై సర్వే నిర్వహించి అధిష్టానానికి నివేదిక అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సర్వే ఆధారంగా బలమైన అభ్యర్థులను గుర్తించి, అంతర్గత విభేదాలు తలెత్తకుండా అభ్యర్థుల జాబితాను ఖరారు చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అన్ని కోణాల్లోనూ సమగ్రంగా ఆలోచించి నిర్ణయం తీసుకున్న తర్వాతే తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆశావహుల్లో ఉత్కంఠ పెరుగుతుండగా, పార్టీ శ్రేణుల్లో కూడా ఆసక్తి నెలకొంది. మొత్తానికి వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తూ, మరో రెండు రోజుల్లో అభ్యర్థులపై స్పష్టత తీసుకురానుందని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

## స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఉప్పర్ పల్లి జన చైతన్య కాలనీ ఫేస్ 1 మహాలక్ష్మి రెసిడెన్స్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్వాహకులు ఆకాంక్షించారు. రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలోని జనచైతన్య కాలనీ ఫేస్-1 మహాలక్ష్మి రెసిడెన్స్ దగ్గర్లో అభయ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం వేడుకలను రెండు రోజులుగా ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మంగళ వారం తెల్లవారు జామున అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్దమ్మతల్లిని భక్తులు కోరుకున్న కోరికలను నెరవేరుస్తుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి శనివారం దేవాలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ ధర్మ కర్తల సభ్యులు తుంగ రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుమన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, సికిందర్ రెడ్డితో పాటు మహా లక్ష్మీ రెసిడెన్స్ కాలనీలోని ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించి పెద్ద ఎత్తున గెలిపించండి

### మధిర విలేకరుల సమావేశంలో

### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

### మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం, నేటి శుభోదయ ::: మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అంతా ఉమ్మడి కుటుంబంలో భావించి ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మధిర లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం అని వివరించారు. 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా ప్రపంచంతో పోటీ పడేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు 6000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నగర రాజ్యాంగ అభివృద్ధి చెందుతుంది ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించాం హైదరాబాద్ బయట మున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాం రేర్ రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సిపాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. గతంలో రేషన్ కార్డుల కోసం చూసి చూసి అలసిపోయిన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అల్ప ఆదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం వినియోగదారుల తరఫున విద్యుత్ శాఖకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది అని తెలిపారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం అని చెప్పారు. హైదరాబాద్ పట్టణంలోనే కాకుండా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అని వివరించారు.

## వికారాబాద్ నూతన సీఐ రఘు కుమార్ సర్పంచులతో ముఖాముఖి కార్యక్రమం



నేటి శుభోదయ వికారాబాద్ 27 జనవరి : వికారాబాద్ పట్టణ నూతన సీఐ రఘు కుమార్ వికారాబాద్ మండలంలోని సర్పంచులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట నిబద్ధత అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని సర్పంచులు గ్రామ యువతకు, ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గ్రామాలలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా సర్పంచులు సహకరించాలని కోరారు. అలాగే గ్రామాలలో జరుగుతున్న క్రైమ్‌పై సర్పంచులతో ముఖాముఖి చర్చ జరిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు క్రైమ్ రేటు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని, గొడవలు, వివాదాలు తలెత్తకుండా చూడాలని సర్పంచులకు సూచించారు. సర్పంచులు చట్ట నిబద్ధతకు కట్టుబడి ఉండేలా అడుగులు వేయాలని తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచుల నుంచి పలు సూచనలు కూడా స్వీకరించారు. అదేవిధంగా గ్రామ సభలకు పోలీసులు కూడా హాజరవుతామని, ప్రజలతో నేరుగా మమేకమవుతామని సీఐ తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి

### యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన



ఖమ్మం, నేటి శుభోదయ ::: బ్యాకింగ్ వ్యవస్థలో 5 రోజల పనిదినాలు అమలు చేయాలని కోరుతూ (యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ) 9 ఉద్యోగ సంఘాలతో కలిసి మంగళవారం ఖమ్మం నగరంలోని ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ వైరా రోడ్ ఖమ్మం ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. తొలుత ఉద్యోగులు అందరూ నిరసన కార్యక్రమంలో భాగంగా వైరా రోడ్ ఖమ్మంలో ర్యాలి నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా లో ఉన్న అన్ని బ్యాకీక్ బ్రాంచిల నుండి 500 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి యు ఎఫ్ బి యు నాయకులు మాట్లాడుతూ దాదాపు 10 సంవత్సారాల నుండి పెండింగ్ లో వున్న 5 రోజల పనిదినాలు అదే డిమాండును పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలో 2024 లో అమలు అయిన 12వ వేతన సవరణ బప్పందంలో కూడా 5 రోజుల పని దినాలును చేర్చడం జరిగిందన్నారు. ఈ అంశంపై ఐ బి ఎ తొ పలు మార్లు సమావేశం జరిపి, అమలు విషయాలను డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్స్యియల్ సర్వీసెస్ (డిఎఫ్ఎస్) కు పంపించడం జరిగిందన్నారు. ఈ నెల 22, 23 న ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిగి విఫలమవడశీతో అందుకే ఉద్యోగ సంఘాలతో కలిసి సమ్మెకు పిలుపు ఇచ్చాయని తెలిపారు. ఈ సమ్మెను ఉద్దేశిస్తూ యూ ఎఫ్ బి యూ నాయకులు షేక్ ఇబ్రహీం, రాంబాబు, రాజేష్, శివకుమార్, శ్రీకాంత్ కృష్ణారెడ్డి, మంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు ట్రేడ్ యూనియన్ నాయకులు, సీఐటీయూ కళ్యాణం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ సింగ్ నర్సింహరావు, సి హెచ్ సీతామహాలక్ష్మి, సంఘీభావం తెలిపారు.






## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయం: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం విజయ మేరీ పాఠశాలలో అనువుగా ఉన్న ఆయా విభాగాల గదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రవాణా,పార్కింగ్ సదుపాయాలతో పాటు,భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు.సబ్ కలెక్టర్ వికాస్ మహతో,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఇతర అధికారులతో డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సాఫీగా జరిగేలా,అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రిపోలింగ్ కు ఆస్కారం ఉండకూడదని అన్నారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ విఠల్,సంబంధిత అధికారులు ఉన్నారు.



## కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: బోధన్ మండలం అమ్దాపూర్ లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు.సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు.విద్యార్థులకు సిద్ధం చేసినమెనూవివరాలుఅడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్,బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని,విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని హితవు పలికారు.తరచూ ఇంటికి వెళ్ళే బాలికల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,వారు పదేపదే ఎందుకు వెళ్తున్నారు అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు.ఇటీవలే బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల అజాగ్రత్త వల్ల ప్రమాదం బారిన పడి మృతి చెందిందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా బాలికల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అంతకుముందు 8వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి,విద్యార్థినులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు.తన వెంట తెచ్చిన చాక్లెట్లు అందించారు.చక్కగా చదువుకోవాలని,అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు.ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.కాగా,పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణం జరిపించాలని,ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చి వేయించాలని,విద్యుత్ వైరింగ్ సరి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు.వంటగది,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్,ఎంఈఓ నాగయ్య,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు ఉన్నారు.




## వైరా రాజకీయ పార్టీల్లో మొదలైన మొదలైన సందడి



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది. ఆశావాహులు తమ తమ స్థానాలను గుర్తిస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ మంగళవారం క్యాంపు కార్యాలయంలో 20 వార్డుకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థుల నుంచి అప్లికేషన్ స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్క వార్డు నుండి ఐదు నుంచి పది అప్లికేషన్ రావడం కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడుతోంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో కూడా ఇటువంటి పరిస్థితి నెలకొంది. 20 వార్డులలో ఆశావాహులు దాదాపు 65 మంది పైగా దరఖాస్తులను ఎన్నికల కార్యాలయంలో అందించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎన్నిక కత్తి మీద సామీ ల తయారయింది. ముఖ్యంగా మరి ఐదో వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ఐదో వార్డునుండి పోటీ చేస్తానంటూ మరొకసారి పార్టీ నాయకులకు స్పష్టం చేయటంతో అయోమయం నెలకొంది. 12వ వార్డులో పోటీ చేయమని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచించినట్టు తెలుస్తోంది. అయినా కానీ వివిధ మార్గాల ద్వారా ప్రయత్నిస్తూ ఐదో వార్డుకే పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. అంతగా పట్టుబడితే ఆ వార్డులో ఏం జరుగుతుందో చూడాలి మరి. ఏది ఏమైనా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గత మూడు రోజుల నుండి అధికార పార్టీకి సిపిఎం పార్టీతో పొత్తు పెట్టుకుని సవాల్ విసురుతుంది. కొంత సానుకూల పరిస్థితులు ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా టిక్కెట్ల కేటాయింపులు ఇరు పార్టీల వారికి ఎంపిక చేయటం అంత సులభంగా కుదిరేటట్టు లేదు. ఏది ఏమైనా వైరా మున్సిపాలిటీ ఎన్నికలు జిల్లాలోని రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ(డి ఈ ఈ టి)

### నిరుద్యోగ యువతకు ఉపాధిని కనుగొనడానికి సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫారమ్.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కే.క్రిష్ణ వేణీ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు,వివిధ కంపెనీలు,ఉపాధి ఏజెన్సీలతో ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఆధారిత మొబైల్ యాప్ 'డేట్ మొబైల్',వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రారంభించిన ఈ డిజిటల్ సౌకర్యాన్ని మైనారిటీ కమ్యూనిటీకి చెందిన మైనారిటీ విద్యావంతులైన నిరుద్యోగ యువత అందరూ పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో ఒక ముఖ్యమైన అంశాన్ని హైలైట్ చేస్తూ,పైన పేర్కొన్న మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవడానికి విద్యార్హతకు ఎటువంటి పరిమితి లేదని,అన్ని రకాల విద్యా,సాంకేతిక సామర్థ్యం ఉన్న అభ్యర్థులు ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేయడం ద్వారా వారు కోరుకున్న వృత్తికి సంబంధించిన ఉపాధి అవకాశాలను కనుగొనవచ్చని అధికారి తెలిపారు.ఐజుజు న నమోదు ప్రక్రియ గురించి సమాచారాన్ని అందజేస్తూ,ఔత్సాహికులు తమ మొబైల్ ఫోన్‌లలో గూగుల్ ప్లే స్టోర్ నుండి 'డేట్ తెలంగాణ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా తమను తాము జాబ్ సీకర్‌గా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## గ్రామ పంచాయతీ కి నెలకు రూ. 35 వేల ఆదాయం



నేటిశుభోదయ - వెలుగోడు, నంద్యాల జిల్లా ప్రతినిధి :: వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కి వాణిజ్య భవనాల వల్ల ప్రతి నెల 35 వేల రూపాయలు వస్తుందని కార్యనిర్వహణ అధికారి నరేంద్ర తెలిపారు. గ్రామ పంచాయతీ కి సంబంధించిన వాణిజ్య భవనాల రూములను మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మొదటి రూమును షేక్ గులాం బాషా 8,399 రూపాయలు, రెండవ రూమును సయ్యద్ మస్తాన్ వలి రూ. 7,725లకు, మూడవ రూమును షేక్ మస్తాన్ రూ. 6,180లు, నాల్గవ రూమును సయ్యద్ మస్తాన్ వలి రూ. 5,768లు, ఐదవ రూమును మీర్జా అబ్దుల్లా బేగ్ రూ. 7,725లు. ఆరవ రూమును నబీ రసూల్ రూ. 8,150 లు జి ఎస్టీ తో కలిపి దక్కించుకున్నారు.ఈ రూములను ప్రతి నెల ఈ బాడుగలను చెల్లించి 26 నెలలుఉపయోగించుకోవచ్చు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జైపాల్, అసిస్టెంట్ ఎంపిడిఓ మురారి, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు అవకాశం ఇవ్వండి సందీప్ మెడికల్




నేటి శుభోదయ వికారాబాద్ 27 జనవరి : నిస్వార్థంగా అభివృద్ధి చేసి చూపెడతానని సందీప్ మెడికల్, వికారాబాద్ స్పష్టం చేశారు. రాజకీయాలలో యువతకు అవకాశం ఇవ్వాలని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి వికారాబాద్ పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ టికెట్ ఆశావహులలో ఒకరిగా ఉన్న మెడికల్ సందీప్, గిరిగేట్‌పల్లి, అనంతగిరిపల్లి పరిధిలోని చెంచుపల్లి ప్రాంత వాసులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను ఆయన శ్రద్ధగా విని, తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత, మహిళలు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, వార్డు అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి నమ్మకాన్ని గెలుచుకుంటూ, నిస్వార్థ సేవతో వికారాబాద్ పట్టణ అభివృద్ధికి పనిచేస్తానని మెడికల్ సందీప్ ఈ కార్యక్రమంలో భరోసా ఇచ్చారు.

## కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభ పోస్టర్లను పార్టీ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలంగా పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభను పార్టీ అర్బన్,రూరల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న జిల్లా కేంద్రంలోని మన గాయత్రి నగర్ వెంకటేశ్వర కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు.గత 4 దశాబ్దాలుగా నిజామాబాద్ జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలలో కామ్రేడ్ యాదగిరన్న పాత్ర మరువలేనిదన్నారు.నిజాంసాగర్,సింగూరు జలాలకై జరిగిన పోరాటానికి కామ్రేడ్ యాదగిరన్న నాయకత్వం వహించాడన్నారు.జిల్లాలో కార్మిక,రైతాంగ పోరాటాలకు మార్గదర్శనం చేశాడన్నారు.కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతి సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి,సెక్రటేరియట్ సభ్యులు ముఖ్య వక్తలుగా హాజరవుతున్నారన్నారు.పార్టీ శ్రేణులు,విప్లవాభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ నిజామాబాద్ బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న డి.రాజేశ్వర్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్టివ్ గా ఆడండి

### క్రికెట్ నిర్వాహకులు మహమ్మద్ మతిన్, ఏ డబ్ల్యూ టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్యల సేవలు భేష్

### ఇందిరాగాంధీ 5వ జాతీయ టి20 ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ చాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 క్రీడాకారులను ఉద్దేశించి వీడియో కాల్ ద్వారా ప్రముఖ సినీ నటుడు రవి సందేశం

### రచ్చా రవి వీడియో కాల్ ప్రదర్శనతో హర్షాతిరేకాలు వెలిబుచ్చిన ఉత్తరప్రదేశ్ ఉమెన్ క్రికెట్ టీం

ఖమ్మం, నేటి శుభోదయ ::: మీరంతా స్పోర్టివ్ గా ఆడి తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మీ రాష్ట్ర ఖ్యాతిని చాటుతూ భవిష్యత్తులో భారత దేశ కీర్తి పతాకాన్ని ఎగరవేసే విధంగా మీ శ్రమ ఉండాలని ప్రముఖ సినీ నటులు జబర్దస్త్ ఫేమ్ రచ్చ రవి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ 5వ జాతీయ టి20 ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్ చాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 క్రీడాకారులను ఉద్దేశించి సీనియర్ జర్నలిస్టు జానిపాషా మిత్రులైన సినీ నటులు రచ్చ రవి సీనియర్ జర్నలిస్టు వీడియో కాల్ ద్వారా సందేశంను అందజేసి క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా రచ్చా రవి వీడియో కాల్ లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన క్రీడాకారుల జట్టు బృందంతో మాట్లాడుతూ తమ తెలంగాణ ప్రాంతంలో ఆహారపు అలవాట్లు అద్భుతంగా ఉంటాయని, క్రికెట్ క్రీడలో యువతులు అంతర్జాతీయ స్థాయిలో తమ క్రీడా పటిమను చూపే విధంగా కృషి చేయాలని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతున్నప్పుడే ప్రతి శ్రమ విజయంలో తొలి మెట్టుగా ఉంటుందని అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నానని పేర్కొన్నారు. రచ్చా రవి వీడియో కాల్ ప్రదర్శనతో ఉత్తరప్రదేశ్ ఉమెన్ క్రికెట్ టీం హర్షాతిరేఖాలు వెలుబుచ్చింది.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### దికార్మిక సంఘాల జేఏసీ పిలుపు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు జిల్లాలోని కార్మిక సంఘాల సమావేశం హమాల్ వాడి,సిఐటియు ఆఫీసులో జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్,టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు.అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని,కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు.కార్మికులకు ఉద్యోగ,ఆరోగ్య భద్రత కరువైందన్నారు.మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పొరేట్ కంపెనీల అనుకూల,కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు.మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,కనీస వేతనాల అమలు కోసం,కనీస పెన్షన్ 9వేల అమలు కోసం,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జీ.భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి.

### ఎక్సరే యూనిట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

నేటి శుభోదయ - వెలుగోడు నంద్యాల జిల్లా ప్రతినిధి: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సూచించారు. మంగళవారం వెలుగోడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సుమారు రూ.10లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్- రే యూనిట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి బుడ్డా వెంగళరెడ్డి ఏర్పాటు చేసిన అప్పటి ఆరోగ్య కేంద్రం దిన దినాభివృద్ధి చెందుతూ నేడు 30 పడకల స్థాయికి చేరుకొని అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉండడం సంతోషదాయమని అన్నారు. ఆస్పత్రిలో కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో త్రాగునీటి సమస్య, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆస్పత్రి ప్రాంగణంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం , మార్చురి గది , కాంపౌండ్ వాల్ నిర్మాణం చెయ్యాలని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆయుష్ విభాగం లో చిన్నపిల్లల ఐ సి యు సెంటర్ ఇరుకుగా ఉందని దాన్ని హాస్పిటల్లో పైఅంతస్తు లో చిన్న పిల్లల వార్డ్ లోకి మార్చేందుకు అనుమతిప్పించాలని కోరగా సానుకూలత వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ ఆస్పత్రి వైద్య బృందం అందించే ఉత్తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమం లో వైద్యులు అమూల్య, సులోచన , అక్రమ్ బాషా, ప్రదీప్ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల చేతుల్లో.ఎమ్మెల్యే




విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల చేతుల్లో ఉందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు సమీపంలోని ఆదర్శ పాఠశాల లో ప్రిన్సిపాల్ నళిని అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవము ఘనంగా జరిగింది.సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యతోపాటు బాషల పైన పట్టు సాధించాలని ప్రాంతాలపై ఒక పట్టు సాధించాలని విద్యార్థులు అప్పుడే సమాజంలో నిలదొక్కుకునే దైర్యం ఉంటుందని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన చదువు విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకొస్తుందని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అహర్నిశలు శ్రమించి బడికి పంపిస్తుంటారని, వారి కలల ఆశయాల సాధన కోసం విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే క్రింద కూర్చొని ఫోటో దిగారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన సమస్యలపై చర్చించి దాదాపు తొమ్మిది లక్షల రూపాయలతో నిర్మించే అంతర్గత సీసీ రోడ్ల నిర్మానానికి భూమి పూజ చేయడం జరిగింది. కోతుల బెడద నుండి విద్యార్థులను కాపాడడం కోసం పాఠశాల మొత్తం ఐరన్ మెస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా అసంతృప్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం తీసుకుపోతామని పేర్కొన్నారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం నళిని, మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్ఐ. సత్యనారాయణ రెడ్డి, విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్, సింగిల్ విండో చైర్మన్ మశీద్ల శంకర్ రెడ్డి, టిడిపి సమన్వయకర్త అన్నారపు శేషి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఎంఏ కలాం, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రసూల్ ఖాన్ , రఘుస్వామి రెడ్డి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సాఫీగా నిర్వహించాలి

### కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం దిశా నిర్దేశం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: ఎలాంటి అవాంతరాలు,లోటుపాట్లకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా,సాఫీగా జరిపించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,







డీ.జీ.పీ శివధర్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు,ఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లకుదిశానిర్దేశంచేశారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లాలో నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయని, మొత్తం 146 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు.ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ బుధవారం నుండి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు వీలుగా ఆయా మున్సిపాలిటీల పరిధిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిజామాబాద్ నగరం,బోధన్ పట్టణాలలో ఎన్నికల భద్రత విషయంతో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని,అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు,నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.నోడల్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా,అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,ప్రజాప్రతినిధులు,అధికారులు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని,మున్సిపల్ పట్టణ పరిధిలో రాజకీయ పార్టీల బ్యానర్లు,ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు,ఇతర ప్రచార సామాగ్రిని తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,కామారెడ్డి ఇంచార్జి అదనపు కలెక్టర్ మధుమోహన్,బోధన్,ఆర్మూర్,బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియా,కిరణ్మయి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట




### శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

### ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే

### స్కూల్ అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి 9 లక్షల వ్యయంతో భూమి పూజ

నేటి శుభోదయ వెలుగోడు.నంద్యాల జిల్లా ప్రతినిధి.: విద్య అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు మంగళవారం వెలుగోడు మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ లో వార్షికోత్సవ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలని జయంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుందని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ముఖ్యంగా విద్యతోపాటు బాషల పైన పట్టు సాధించాలని ప్రాంతాలపై ఒక పట్టు సాధించాలని విద్యార్థులు అప్పుడే సమాజంలో నిలదుకొని నిలబడగ సైర్యం ఉంటుందని తెలిపారు క్రమశిక్షణతో కూడిన చదువు విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకొస్తుందని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అహర్నిశలు శ్రమించి బడికి పంపిస్తుంటారని వారి కలల ఆశయాల సాధన కోసం విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎక్కడలేని విధంగా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం అమలు చేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యంలో సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం అంటే ఈ ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని తెలిపారు ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యాశాఖ సమర్థవంతంగా ఉందని మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించి ప్రతి పాఠశాలలో టీచర్లను నియమించడం గొప్ప చరిత్రని తెలిపారు రాజకీయ నాయకులకు చాలా పనులు ఉంటాయని అయితే విద్యార్థులకు సంబంధించిన కార్యక్రమంలో ఒక రెండు గంటలు పాల్గొన్న కూడా వారు ఆ ఒత్తిళ్ళను జయించి మరి రెట్టింపు ఉత్సాహంతో రాజకీయ నాయకులు పనిచేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే క్రింద కూర్చొని ఫోటో దిగారు అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన సమస్యలపై చర్చించి దాదాపు తొమ్మిది లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం భూమి పూజ చేయడం జరిగిందని కోతుల బెడద నుండి విద్యార్థులను కాపాడడం కోసం పాఠశాల మొత్తం ఐరన్ మెస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు అదేవిధంగా అసంతృప్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం తీసుకుపోతామని పేర్కొన్నారు కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం నళిని మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి ఆర్ఐ. సత్యనారాయణ రెడ్డి విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ సింగిల్ విండో చైర్మన్ మాండ్ల శంకర్ రెడ్డి టిడిపి సమన్వయకర్త అన్నారపు శేశరెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు ఎంఏ కలాం మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు టిడిపి పట్టణ అధ్యక్షుడు రసూల్ ఖాన్ టిడిపి నాయకులు జాకెట్ హుస్సేన్ ఇంతియాజ్ రఘుస్వామి రెడ్డి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ.

## డా. చందు నాయక్ కు ఉత్తమ అధికారిగా అవార్డు




ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య ఆరోగ్యశాఖలో అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. గా వైద్యసేవలు అందిస్తున్న డా. చందు నాయక్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ రిపబ్లిక్ దినోత్సవాల్లో భాగంగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందించి అభినందించారు. జిల్లాలో తమదైన ముద్రతో ఎం.సి.హెచ్. సేవలు, అసంక్రమిత వ్యాధుల నివారణ, లెప్రసి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ నివారణ చర్యలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చారని ఈ సంధర్భంగా అధికారులు అభినందించారు.

## వైభవంగా తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్ నియోజకవర్గం 27 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్?లో తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ యూనియన్ క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో యూనియన్ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లాను వైద్య రంగంలో ముందుంచాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా వైద్య సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, విజయభాస్కర్, డిప్యూటీ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు వినోద్ బాబ్జి, జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర నాయకులు భూంపల్లి రాజు, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలపు నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, ప్రచార కార్యదర్శి ఎన్. సురేష్ కుమార్, గజ్వేల్ డివిజన్ మహిళ అధ్యక్షులు జి.మంగ, డివిజన్ ఉపాధ్యక్షులు రవికుమార్, ముఖ్య సలహాదారు బి. శ్రీనివాస్, మహేందర్ ఫార్మసిస్ట్, వెంకటరమణ ఎంపీహెచ్వో, శ్యామల, సరస్వతి, అరుణ, సుజాత, స్వరూప రాణి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం 27 జనవరి 2026 : నేటి శుభోదయ: యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం కైలాస పురంలో శ్రీ వాసవి రేణుకా బసవ లింగేశ్వర ఆలయంలో మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు,మహా అన్నప్రసాదం అందజేశారు అనంతరం సారథి న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవనామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి లభిస్తుందని అన్నారు,వచ్చే ఆదివారం ఫిబ్రవరి ఒకటవ తారీకు రోజున ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, వేడుకల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐ హెచ్ ఆర్ సి ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సామ ప్రశాంతి శ్రీధర్ దంపతులు, తెలంగాణ రక్షణ సమితి డి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ సిలివేరి ఇంద్ర గౌడ్, ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాల్వేరు ఉపేందర్,ప్రొద్దుటూరు రమేష్ , నర్సంపేట రవీందర్,బి వేణు,మాధవి, గంధమల్ల మాడిశెట్టి రమాదేవి,ఎన్ లత,ఎన్ సులోచన,శ్రీనివాస్ రాధా, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు

## భద్రం నాన్న లఘు చిత్రాన్ని విడుదల - డీజీపీ శివధర్ రెడ్డి

### సర్వేజనా ఫౌండేషన్ ద్వారా డాక్టర్ గురువారెడ్డి చేసిన రోడ్డు భద్రత ఉద్యమానికి అభినందనలు



నేటి శుభోదయ సికింద్రాబాద్ జిల్లా ప్రతినిధి సాయి : రోడ్డు ప్రమాదాలను తగ్గించి బాధ్యతాయుతమైన రహదారి వినియోగాన్ని ప్రోత్సహించడంలో సర్వేజనా ఫౌండేషన్ చేపడుతున్న విస్తృత స్థాయి రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్?ను మరింత సురక్షిత నగరంగా మార్చడం, రోడ్డు మరణాలను తగ్గించడం లక్ష్యంగా సర్వేజనా ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా వినూత్న అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలల నుంచే రోడ్డు భద్రతపై విద్య, పిల్లల ద్వారా తల్లిదండ్రులపై అవగాహన కల్పించే ప్రచారాలు, అలాగే నగరంలోని ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద యమధర్మరాజు వేషధారణలో వాలంటీర్లతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను తెలియజేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మంగళవారం సాయంత్రం డీజీపీ చేతుల మీదుగా రోడ్ సేఫ్టీ స్టిక్కర్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు కలిగే పరిణామాలను వివరిస్తున్న "బద్రం నాన్న" అనే రోడ్డు భద్రతా అవగాహన లఘు చిత్రాన్ని అధికారికంగా విడుదల చేశారు. ఈ లఘు చిత్రాన్ని సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎ.వి. గురవ రెడ్డి మరియు సీఈఓ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డిల నాయకత్వంలో రూపొందించారు. ఫౌండేషన్ చేస్తున్న నిరంతర కృషిని ప్రశంసించిన డీజీపీ, ఇటువంటి కార్యక్రమాలు రోడ్లపై భద్రతను పెంచడంలో, విలువైన ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే 116 శతకాలతో కూడిన "బండిశతకం" పుస్తకాన్ని విడుదల చేశామని, ఇప్పుడు మరింత విస్తృత ప్రజానీకానికి చేరువయ్యేలా "బద్రం నాన్న" లఘు చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ అనిల్, రోడ్ సేఫ్టీ మేనేజర్ సిద్ధార్థ్, సర్వేజనా ఫౌండేషన్ బృంద సభ్యులు పాల్గొన్నారు.




# కష్టపడినా ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా ఉంటాను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం జనవరి 27 **(నేటి శుభోదయ):** ప్రతి ఒక్క కార్యకర్తకు ఎమ్మెల్యే భరోసా కష్టపడినా ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా ఉంటాను అని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ అన్నారు చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ ఫాతిమాపురంలో కార్యకర్త అధినేత కార్యక్రమంలో భాగంగా రేషన్ దుకాణని ప్రారంబించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తామని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు వెళ్తుందని తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ కష్టపడి పనిచేసే కార్యకర్తలే బలంమని పార్టీ బలోపేతం కోసం గ్రామీణ స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాలని కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు వెళ్లాలి అని సూచించారు సీఎం చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరం అనుభవజ్ఞుడైన నాయకుడిగా పాలనలో స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టే శక్తి చంద్రబాబుకే ఉందని అభివృద్ధి సంక్షేమం రెండింటినీ సమతుల్యం చేస్తూ పాలన సాగిస్తున్నారు రాష్ట్రానికి బాబు నాయకత్వం ఎంత అవసరమో ప్రజలే గుర్తిస్తున్నారు అని కార్యకర్తలే పార్టీకి ప్రాణం పార్టీ కార్యకర్తల సంక్షేమం వారి గౌరవం తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ ప్రథమ ప్రాధాన్యతేనని స్పష్టం చేశారు ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుల్లా చూసుకునే పార్టీ తెలుగుదేశం మహిళలు బయటకు వెళ్లి వారి ఆర్థికంగా బలపడాలని మహిళా స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చారని అదే విధంగా తల్లికి వందనం పేరుతొ ఇంట్లో ఎంత మంది ఉన్నారో వారి అందరకి నగదు వేసేరని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నాణ్యమైన భోజనం పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చింతలపూడి ఎత్తిపోతాల పథకం వచ్చే సంవత్సరం నాటికీ పూర్తి అవుతుందాని పోలవరం ప్రాజెక్ట్ వచ్చే ఏడాది నాటికీ ముఖ్యమంత్రి పూర్తి చేస్తారని గ్రామ అభివృద్ధికి అందరూ సహకారించాలని పంచాయతీ అభివృద్ధి కి తీర్మానం ఇవ్వాలని ఇవ్వకపోతే ప్రజలు అన్ని గమనిస్తున్నారని రోడ్లు వేస్తున్నామని నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తున్నట్టు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఇద్దరం కలసి నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాట్టు తెలిపారు పామాయిలు రైతులకు మద్దతు ధర ఎంతో కృషి చేసేరాని గుర్తు చేసేరు ఢిల్లీ లో జిల్లా నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కోసం కృషి చేస్తున్నారని కూటమి కార్యకర్తలను రెచ్చ గోడితే సహించను అని మీరు రెచ్చ గోడితే రెచ్చిపోయే పరిస్థితి లేదు కార్యకర్తలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోము ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చింతా విష్ణు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు గ్రీన్ అండ్ బ్యూటిషన్ డైరెక్టర్ పల్లి శ్రీను గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ కనమతరెడ్డి రాజశేఖర్ రెడ్డి జనసేన గ్రామ కమిటీఅధ్యక్షులు.కోసన చంద్రబాబు ఎన్డీఏ కూటమి నాయకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హై రిస్క్ గర్భిణీలను గుర్తించి మాత శిశు మరణాలను అరికట్టండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 27 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ప్రమాద లక్షణాలు గల గర్భిణీ స్త్రీల గుర్తింపు,నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గంగస్థాన్ లోని ఐఎంఏ హాల్ నందు నిర్వహించినట్లు జిల్లా శిక్షణ కేంద్ర ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాద లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి,సమర్థవంతంగా నిర్వహణ చేసినప్పుడే మాతా శిశు మరణాలు తగ్గించవచ్చు అన్నారు.క్షేత్రస్థాయిలో ప్రతి ఆషా కార్యకర్త గృహ సందర్శనలో గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని హై రిస్క్ గల గర్భిణీలను ప్రత్యేకంగా గుర్తిస్తూ తరచూ ఫాలో అప్ చేయాలన్నారు.అదేవిధంగా ప్రతి ఏఎన్ఎం వద్ద గర్భిణీ స్త్రీల జాబితా ఉండాలని ప్రతి గర్భిణీ స్త్రీ మదర్ ఇన్ మదర్ అవుట్ సమాచారాన్ని ఒకరి ద్వారా ఒకరు తెలుసుకుంటూ



ప్రమాద లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను ప్రసవం అయ్యేంతవరకు ఫాలో అప్ చేయాలని అన్నారు. ముఖ్యంగా 12 వారాల లోపు గర్భిణీ స్త్రీల నమోదు,ఎత్తు, బరువు, జ్వరం రక్తహీనత,ప్రమాద సంకేతాలను గుర్తించి తదనుగుణంగా ప్రసవ ప్రణాళికచేయాలన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నుండి రిసోర్సు పర్సన్ లు గా డాక్టర్ కావ్య,డాక్టర్ శర్వాణి హాజరయ్యారు.శిక్షణలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సంబంధించి ప్రమాద లక్షణాలైనా గుండె జబ్బులు,ఎపిలేప్సీ, క్షయ,హెచ్ఐవి వాటితో పాటు గర్భిణీల్లో సంభవించే హైపర్ టెన్షన్,మధుమేహం,రక్తహీనత,శ్వాసలో ఇబ్బంది,జాండిస్,పిండ కదలికలో తగ్గుదల,మానసిక వ్యాధులు, తీవ్రమైన రక్తస్రావం,పిండ ఎదుగుదల లేకపోవడం,మొదలగు అంశాలతో పాటు ఎల్ఎంఎస్ యాప్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ డివిజన్ ఏఎన్ఎం లకు,బోధన్ డివిజన్ నుండి నాలుగు పీహెచ్ సీల ఏఎన్ఎంలకు మొత్తం 225 మందికి శిక్షణ ఇవ్వడం జరిగినట్లు తెలియజేశారు,ఈ శిక్షణను జిల్లాలోని అందరూ ఏఎన్ఎంలు వైద్యాధికారులకు విడతలవారీగా ఇవ్వడం జరుగుతుందన్నారు.పి ఓ ఎం డాక్టర్ సిహెచ్ శ్వేత చేతుల మీదుగా ఏఎన్ఎం లకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో పి ఓ డి టి టి డాక్టర్ వినయ్ కుమార్,హెచ్ డబ్ల్యు ఈ ఈ ఓ జాహిద్ హాఫీజ్,డి పి హెచ్ ఎన్ ఓ సరళ,డీసీఎం వినోద్ హాజరయ్యారు.

## సమ్మెలో పాల్గొన్న బ్యాంక్ ఉద్యోగులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర డిసిసిబి ఉద్యోగుల బేఫీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె అనిల్ కుమార్ , ఖమ్మం జిల్లా డీసీసీబీ ఉద్యోగుల బేఫీ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పి మంగయ్య లో ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఒక్క రోజు సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన, ప్రదర్శన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ రవి నాయక్ లు భారతదేశ యుఎఫ్బిఐ పిలుపుమేరకు బ్యాంకు ఉద్యోగుల ఐదు రోజుల పని దినాలు కల్పించుట కోసం నిరసన ర్యాలీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బేఫీ యూనియన్ సభ్యులు, బ్రాంచ్ మేనేజర్లు ఎన్ దుర్గాదేవి, స్రవంతి, జి. కవిత, ఎన్. మంజూష, శ్రీ వాణి, రీటా, సంతోషి, పర్వతాలు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

| EDULAPURAM MUNICIPALITY CONGRESS PARTY FIRST LIST | | |
|---|---|---|
| WARD NO. | RESERVATION | NAME OF THE CANDIDATE |
| 2ND | GENARAL(W) | ENUGU SWARUPA W/O RAMULU |
| 3RD | BC(W) | VELUGU SAIDHAMMA W/O SUDHAKAR |
| 5TH | GENARAL | BANOTHU NAGENDRA PRASAD S/O THARYA |
| 6TH | GENARAL(W) | VEMIREDDY SIVADEVI W/OVENKATAREDDY |
| 7TH | GENARAL | BURRA MAHESH S/O LAXMAIAH |
| 8TH | BC(W) | SANGHANI SUSHEELA W/O BACHAIAH |
| 9TH | SC | KANDUKURI SESHAMMA W/O VENKATNARAYANA |
| 11TH | GENARAL(W) | PERAM VENKATA LAXMI W/O VENKAIAH |
| 12TH | BC | CHAPPIDI GOVIND RAO S/O KOTAIAH |
| 14TH | GENARAL | THAMMINENI NAVEEN S/O KRISHNAIAH |
| 15TH | GENARAL(W) | THAMMINENI MANGATHAI W/O KRISHNAIAH |
| 16TH | SC | INAPA RAMBABU S/O GOPAIAH |
| 17TH | SC(W) | GODDUGORLA KRISHNA KUMARI W/O GURUNARAYANA |
| 19TH | BC(W) | MALADI SIRISHA D/O MALLAIAH |
| 23RD | SC(W) | POKABATHINI ANITHA W/O ANANDARAO |
| 24TH | ST | BANOTH BHASKAR S/O DEVADASU |
| 26TH | ST(W) | BANOTH DIVYA D/O PAPIYANAYAK |
| 27TH | ST | BHUKYA POOLCHAND NAYAK S/O SOMLA |
| HON"BLE MINISTER PONGULETI CAMP OFFICE INCHARGE _ TUMBURU DAYAKAR REDDY | | |

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 32 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 18వార్డులకు తమ అభ్యర్థులను తాజాగా విడుదల చేసింది. వారిలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

## భారత్- ఇయుల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం



న్యూఢిల్లీ : భారత్ – యూరోపియన్ యూనియన్ (ఇయు)ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని మోడీ మంగళవారం ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ జిడిపిలో ఇండియా- యూరోపియన్ యూనియన్ వ్యాపార భాగస్వామ్య వాటా ప్రపంచ వాణిజ్యంలో మూడింట ఒకవంతు (25 శాతం) ఉందని మోడీ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది చివరలో సంతకం చేసే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి ఈ ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశముంది. 2007 నుండి భారత్- యూరోపియన్ యూనియన్ ల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. అంటే దాదాపు 18 ఏళ్ల తర్వాత ఈ ఏడాదిలో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. కాగా, ఇయు- ఇండియాకు మధ్య 26వ తేదీనే వాణిజ్య ఒప్పందం కుదిరిందని, అధికారికంగా జనవరి 27న ప్రకటించే అవకాశం ఉందని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ సోమవారం ధృవీకరించారు.

## విబి జి రామ్‌జి చట్టం రాజ్యాంగ హక్కుల్ని హరిస్తుంది

బెంగళూరు : మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టానికి బదులుగా విబిజి రామ్ జి చట్టాన్ని కేంద్రం తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ కర్ణాటకలో కాంగ్రెస్ నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో భాగంగా చేపట్టిన 'లోక్‌భవన్ ఛలో' ముట్టడి కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె శివకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ.. 'నేడు కెపిసిసి (కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) పిలుపు మేరకు మేము రాష్ట్రవ్యాప్తంగా నిరసన నిర్వహించాము. ఈ నిరసనలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. కోర్టు ఉత్తర్వు ఉన్నందున మేము నిరసన ర్యాలీ నిర్వహించలేదు. అందుకే మేము రెండు బస్సుల్లో వచ్చి రాజ్‌భవన్‌ని ముట్టడించాము. కేంద్రం ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ చట్టానికి బదులు విబిజి రామ్‌జి చట్టాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన చేపట్టాం. విబిజిరామ్ జీ ద్వారా రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని వారు తీసుకుంటున్నారు. ఈ విబిజి రామ్‌జితో కేంద్రమే ప్రతిదీ నిర్ణయిస్తుంది. రాబోయే రోజుల్లో కర్ణాటక అంతటా ఈ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తన ఆందోళనల్ని తీవ్రతరం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మేము నిరసనల్ని చేపడతాం. విబిజి రామ్ జిని వెనక్కి తీసుకుని.. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎను తిరిగి తీసుకురావాలి. అప్పటివరకూ మేము మా పోరాటాన్ని కొనసాగిస్తాము. ప్రజా మద్దతు కూడగట్టడానికి రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పార్టీ పాదయాత్రలు చేపడుతుంది' అని ఆయన అన్నారు.

## 'జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను సస్పెండ్ చేయాలి'

తాడేపల్లి: మహిళపై దారుణానికి ఒడిగట్టిన రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆయన్ను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల నుండి మహిళలకు రక్షణ లేదు. మహిళలపై బరి తెగించి మృగాలుగా వ్యవహరిస్తున్నారు. మహిళల జీవితాలతో అడుకుంటున్నారు. తప్పు చేస్తే శిక్షిస్తారనే భయం లేకుండా పోయింది. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళ జీవితాన్ని నాశనం చేశాడు. అతనిపై ఇంకా ఎందుకు కేసులు పెట్టలేదు. తప్పుడు పనులు చేసే వారికే ప్రభుత్వం మద్దతు ఇస్తోంది. రాప్తాడులో పద్నాలు మంది టీడీపీ కార్యకర్తలు లైంగిక దాడి చేస్తే కేసు లేదు. కిరణ్ రాయల్ అనే జనసేన నేత లక్ష్మి అనే మహిళ జీవితాన్ని రోడ్డున పడేశాడు. కోట వినూత మీద టీడీపీ ఎమ్మెల్యే స్పై చేస్తే చర్యలు లేవు. తిరువూరు ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాస రావు వలన మహిళా వీఆర్వోపై దాడి చేసినా చర్యలు లేవు. ఇప్పుడు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మహిళకు ఐదుసార్లు అబార్షన్ చేయించాడు. లొంగక పోతే ఆమె కొడుకుని చంపుతానని బెదిరించాడు. పవన్ కళ్యాణ్ కనీసం ఆ ఎమ్మెల్యేను సస్పెండ్ చేస్తారా. మహిళపై చేయి వేస్తే అదే చివరి రోజు అన్న చంద్రబాబు ఇప్పుడు ఏం చర్యలు తీసుకుంటారు. మహిళా హోంమంత్రి అనితకు రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు కనపడటం లేదా. మంత్రి సంధ్యారాణి పీఏ మహిళను అన్యాయం చేస్తే తిరిగి బాధితురాలి మీదే కేసు పెట్టారు అధికారమదంతో ఉన్న ఇలాంటి వారి వల్ల మహిళలకు రక్షణ ఉంటుందా. అసలు రాష్ట్రంలో మహళా కమిషన్ ఏం చేస్తోంది. సుమోటోగా ఎందుకు కేసు పెట్టలేదు.బలహీనతలు ఉంటే బయటకు రానీయవద్దని ప్రకటన చేసిన పార్టీ జనసేన. తప్పులు చేయవద్దని చెప్పకుండా వీడియోలు బయటకు రానీయవద్దన్న ఏకైక పార్టీ జనసేన'అని మండి పడ్డారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు స్టేట్ ఎలక్షన్ కమిషన్ చీఫ్ రాణి కుమిదిని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. జనవరి 30 వరకు నామినేషన్లు దాఖలు గడువు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన. ఫిబ్రవరి 3న తుది అభ్యర్థుల జాబితా విడుదల కానుంది. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహణ.. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. మున్సిపల్ ఎన్నిక పోలింగ్.. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగనుంది. 52.43 లక్షల మంది ఓటర్లకు గాను 2,996 వార్డుల్లో 8,203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయనున్నారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ మహేష్ భగవత్ మీడియాతో మాట్లాడారు. 'మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు చెప్పారు. 50 వేల వరకు మాత్రమే నగదు అనుమతి... 50 వేల కంటే ఎక్కువ ఉంటే రసీదు ఉండాలి. వెబ్ కాస్టింగ్ ఉంటుంది.. పటిష్టమైన బందొబస్తు ఉంటుంది. 22వేల మంది పోలీసులు ఎన్నికల నిర్వహణలో పాల్గొంటారు. 1926 సెన్సిటివ్, 13 వందలు అత్యంత క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించాం. కమ్యూనల్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు నిర్మల్, బైంసా, బోధన్, నిజామాబాద్‌లు ఉన్నాయి. మేడారం వెళ్లే వాళ్ళను చెకింగ్ నుంచి మినహాయింపు ఉంటుంది' అని తెలిపారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్.. కొత్త కండీషన్




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , విప్రో అడుగుజాడల్లో నడుస్తూ మరో దేశీ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. తన వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని మరింత కఠినతరం చేసింది. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులను కోరుకునే ఉద్యోగుల కోసం కొత్త షరతులను ప్రవేశపెట్టింది. బెంగళూరు ప్రధాన కార్యాలయంగా ఉన్న ఇన్ఫోసిస్, ఇకపై ఒక్కో త్రైమాసికంలో గరిష్టంగా ఐదు అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు లేదా వర్క్ ఫ్రమ్ ఆఫీస్ మినహాయింపులకు మాత్రమే అనుమతి ఇస్తుంది. ఉద్యోగి లేదా అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సంబంధించిన క్లిష్టమైన వైద్య పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే దీనికి మినహాయింపు ఉంటుంది. అలాంటి సందర్భాల్లో డాక్టర్ వెరిఫికేషన్‌తో పాటు అవసరమైన డాక్యుమెంట్లు తప్పనిసరిగా సమర్పించాలి. ప్రస్తుతం జాబ్ లెవల్ 5, అంతకంటే తక్కువ స్థాయిలో ఉన్న ఉద్యోగులు నెలకు కనీసం 10 రోజులు కార్యాలయం నుంచి పని చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు, అదనంగా సహాయక వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులు కోరే అభ్యర్థనలపై మరింత నియంత్రణకు ఉద్దేశించినవిగా కంపెనీ తెలిపింది. ఉద్యోగులకు మేనేజర్లు పంపిన ఈమెయిల్స్ ప్రకారం.. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆమోదం కోసం వచ్చే అభ్యర్థనల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ఏదైనా వర్క్ ఫ్రమ్ హోమ్ అభ్యర్థన ఉంటే ఈమెయిల్ ద్వారా కాకుండా సిస్టమ్ ద్వారా ముందస్తు ఆమోదం పొందాలని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో సమస్యలు తలెత్తకుండా ఉద్యోగులు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. "పాలసీ ప్రకారం అభ్యర్థన ఆమోదించబడకపోతే, మేనేజర్లుగా తాము చేయగలిగేదేమీ లేదు" అని పేర్కొన్నారు. దేశంలో రెండవ అతిపెద్ద ఐటీ సంస్థగా ఉన్న ఇన్ఫోసిస్‌లో 3 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. కంపెనీ 2023 నవంబర్ 20న రిటర్న్-టు-ఆఫీస్ విధానాన్ని ప్రకటించినప్పటికీ, దాన్ని 2024 మార్చి 10 నుంచి పూర్తిస్థాయిలో అమలు చేయడం ప్రారంభించింది. ఈ విధానం ప్రకారం ఉద్యోగులు కార్యాలయంలో కనీసం మూడు గంటలు గడపాల్సి ఉంటుంది.

# ఈ-గేమింగ్ రంగంలో నియామకాలు భళా!


భారతీయ గేమింగ్ పరిశ్రమ ప్రస్తుతం ఒక కీలక మలుపులో ఉంది. రియల్ మనీ గేమింగ్ పై ఉన్న ఆంక్షలు సుమారు రెండు లక్షల ఉద్యోగాలపై ప్రభావం చూపుతాయనే ఆందోళనల మధ్య, ఈ-గేమింగ్ రంగం అనూహ్య రీతిలో పుంజుకుంటోంది. గడిచిన ఐదు నెలలుగా పరిశ్రమ తన వ్యూహాలను మార్చుకుంటూ, ప్రతిభను నిలుపుకోవడమే కాకుండా కొత్త విభాగాల్లో ఉపాధి అవకాశాలను సృష్టిస్తోంది.

## కోర్ డెవలప్‌మెంట్‌కు క్రేజ్

ప్రస్తుతం భారతీయ గేమింగ్ మార్కెట్ కేవలం వినోదం కోసమే కాకుండా హై-ఎండ్ గేమ్ డెవలప్‌మెంట్ హబ్‌గా మారుతోంది. ఇన్‌స్టాహైర్ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం ఈ రంగంలో 50,000 నుంచి 60,000 వరకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. యూనిటీ , అన్‌రియల్ డెవలపర్లు, సీంం ఇంజినీర్లు, 3డీ ఆర్టిస్టులు, గేమ్ డిజైనర్లకు గిరాకీ పెరిగింది. మొత్తం ఉద్యోగాల్లో వీటి వాటా 70-80 శాతంగా ఉంది. భారతీయ స్టూడియోలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి ాూాూా క్వాలిటీ టైటిల్స్ రూపొందించడంపై దృష్టి పెట్టాయి. టోర్నమెంట్ మేనేజర్లు, కంటెంట్ క్రియేటర్లు, అనలిస్ట్ ఉద్యోగాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. 2026 చివరి నాటికి గేమింగ్ రంగంలో ఉపాధి 60-70 శాతం వృద్ధి చెందుతుందని ఇన్‌స్టాహైర్ అంచనా వేసింది.

## నియంత్రణలతో భరోసా

'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం, 2025' అమల్లోకి రావడం పరిశ్రమకు ఒక వరంలా మారిందని కొందరు నిపుణులు



చెబుతున్నారు. ఇది ఆర్‌ఎంజీ, సాధారణ ఈ-గేమ్స్ మధ్య స్పష్టమైన సరిహద్దులను ఏర్పరిచినట్లు తెలుపుతున్నారు. '75 శాతం భారతీయ ఈ-స్పోర్ట్స్ ప్లేయర్లు ఈ రంగాన్ని ఒక గౌరవప్రదమైన కెరీర్‌గా భావిస్తున్నారు. కేవలం ప్లేయర్లుగానే కాకుండా కోచ్‌లు, ఈవెంట్ మేనేజర్లుగా మారేందుకు 56 శాతం మంది ఆసక్తి చూపుతున్నారు' అని జెంట్‌సింథసిస్ సర్వే తెలిపింది.

## ప్రతిభను వదులుకోని కంపెనీలు

ఆర్‌ఎంజీ కంపెనీల్లో గతంలో నియామకాలు తాత్కాలికంగా నెమ్మదించినప్పటికీ అక్కడ ఉన్న నైపుణ్యం కలిగిన సిబ్బందిని ఇతర గేమింగ్ విభాగాలు అందిపుచ్చుకుంటున్నాయి. డ్రీమ్ స్పోర్ట్స్ తమ వద్ద ఉన్న ప్రతిభను వదులుకోకుండా తమ గ్రూప్‌లోని ఇతర ఏడు ప్లాట్‌ఫారమ్‌ల్లో ఉద్యోగులను సర్దుబాటు చేస్తామని ప్రకటించింది. ఫెలిసిటీ గేమ్స్ గతంలో ఆర్‌ఎంజీ విభాగాల్లో పనిచేసిన హెడ్ ఆఫ్ ఇంజినీరింగ్, అనలిటిక్స్ వంటి కీలక నిపుణులను నియమించుకుంది. పరిశ్రమ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆర్‌ఎంజీపై ఆంక్షలు ఒక రకంగా ఇతర గేమింగ్ విభాగాలు గ్లోబల్ స్థాయిలో ఎదిగేందుకు మార్గం సుగమం చేశాయి.

# యాప్‌రే యాప్..

## డౌన్‌లోడ్స్‌లో ప్రపంచంలో మనమే టాప్

మొబైల్ అంటేనే యాప్స్. ఉత్పాదకత, వినోదం, సోషల్ మీడియా, విద్య, యుటిలిటీ, ఈ--కామర్స్.. అవసరం ఏదైనా మొబైల్ అప్లికేషన్స్‌తోనే (యాప్స్) మన జీవితం ముడిపడి ఉంది. ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది 14,900 కోట్ల యాప్ డౌన్‌లోడ్స్ నమోదయ్యాయంటే వీటికి ఉన్న డిమాండ్ అర్థం చేసుకోవచ్చు. డౌన్‌లోడ్స్‌తోపాటు వినియోగంలోనూ భారత్ అగ్రస్థానంలో ఉంది. ఐఓఎస్, గూగుల్ ప్లే స్టోర్ వేదికగా ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది నిమిషానికి వివిధ రకాల యాప్స్‌నకుగాను 2,84,000 డౌన్‌లోడ్స్ నమోదయ్యాయి. ఫీచర్స్, కంటెంట్, సేవల కోసం మొబైల్ యూజర్లు ఈ యాప్స్‌నకు నిమిషానికి రూ.2.9 కోట్లు ఖర్చు చేశారు. తొలిసారిగా గేమ్స్ కంటే యాప్స్‌పై అధికంగా వ్యయం చేశారని అమెరికాకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్, యాప్ డేటా ఎనాలిసిస్ కంపెనీ సెన్సార్ టవర్స్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో యాప్‌ల కథాకమామీషు ఎలా ఉందో చూద్దాం..







# విరాట్ కోహ్లి సరసన సంజూ శాంసన్

గౌహతి వేదికగా న్యూజిలాండ్‌తో నిన్న (జనవరి 25) జరిగిన మూడో టీ20లో టీమిండియా ఓపెనింగ్ బ్యాటర్ సంజూ శాంసన్ ఓ అవమానకర రికార్డును మూటగట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గోల్డెన్ డకౌటైన (తొలి బంతికే ఔట్) శాంసన్.. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక గోల్డెన్ డకౌట్లైన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ క్రమంలో దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి సరసన చేరాడు. విరాట్, శాంసన్ భారత్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో తలో ఏడు సార్లు గోల్డెన్ డకౌట్లు అయ్యారు. విరాట్ ఈ అవాంఛిత రికార్డును చేరుకునేందుకు 117 మ్యాచ్‌లు తీసుకుంటే, శాంసన్ కేవలం 47 మ్యాచ్‌ల్లోనే ఈ అపవాదును మూటగట్టుకున్నాడు. ఈ జాబితాలో మరో దిగ్గజ బ్యాటర్ రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. రోహిత్ తన 151 మ్యాచ్‌ల అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో ఏకంగా 12 సార్లు ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు.

## అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక గోల్డెన్ డకౌట్స్

**12 - రోహిత్ శర్మ (151 మ్యాచ్‌లు)**
**7 - సంజు సాంసన్ (47 మ్యాచ్‌లు)లి**
**7 - విరాట్ కోహ్లీ (117 మ్యాచ్‌లు)**
**6 - సూర్యకుమార్ యాదవ్ (96 మ్యాచ్‌లు)**
**5 - కేఎల్ రాహుల్ (68 మ్యాచ్‌లు)**

మ్యాచ్ విషయానికొస్తే.. న్యూజిలాండ్ నిర్దేశించిన 154 పరుగుల లక్ష్యాన్ని కేవలం 10 ఓవర్లలనే ఛేదించిన భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే 3-0తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన భారత్.. న్యూజిలాండ్‌ను 153 పరుగులకే (9 వికెట్లకు) కట్టడి చేసింది. బుమ్రా (4-0-17-3), బిష్ణోయ్ (4-0-18-2), హార్దిక్ (3-0-23-2), హర్షిత్ రాణా (4-0-35-1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. న్యూజిలాండ్ తరఫున గ్లెన్ ఫిలిప్స్ (48) టాప్ స్కోరర్‌గా నిలువగా.. చాప్‌మన్ (32), సాంట్నర్ (27) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు తొలి బంతికే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో సంజూ శాంసన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే ఆతర్వాత వచ్చిన ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగి భారత గెలుపును ఆదిలోనే ఖరారు చేశారు. వీరిద్దరూ ప్రతి బంతిని బౌండరీ, సిక్సర్‌గా తరలించడమే లక్ష్యంగా పెట్టుకొని ఆడారు. ఇషాన్ 13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 28 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం వచ్చిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా అభిషేక్, ఇషాన్ విధ్వంసాన్ని కొనసాగించాడు. వీరిద్దరి ధాటికి భారత్ కేవలం 10 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అభిషేక్ 20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 68 పరుగులు.. స్కై 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అజేయమైన 57 పరుగులు చేసి టీమిండియాకు మెరుపు విజయాన్ని అందించారు.

## శాంసన్ ఫామ్‌పై ఆందోళనలు

ఈ సిరీస్‌లో శాంసన్ ఫామ్ ఆందోళన కలిగిస్తుంది. మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ అతను దారుణంగా విఫలమయ్యాడు. కేవలం 10, 6 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌కు ముందు సౌతాఫ్రికా సిరీస్‌లోనూ శాంసన్ చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయలేదు. అయినా అతనికి ప్రపంచకప్ బెర్త్ దక్కింది. వరస వైఫల్యాల నేపథ్యంలో శాంసన్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అతనికి పోటీగా ఇషాన్ కిషన్ దూసుకొస్తున్నాడు. ఇషాన్ తనకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ శాంసన్ స్థానానికి ఎసరు పెట్టేలా ఉన్నాడు. ఇషాన్ కాకపోయినా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేరును సెలెక్టర్లు పరిశీలించవచ్చు. ఏం జరుగుతుందో వేచి చూడాలి.






Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620